


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

ఆదివారం 6 జులై 2025 పేజీలు 8


## గురుకుల కళాశాలల్లో తనిఖీలు నిర్వహించిన కలెక్టర్



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని గురుకుల కళాశాలలను శనివారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న విద్యా, మౌలిక సదుపాయాల పరిరక్షణపై ప్రత్యేక దృష్టితో ఈ తనిఖీలు చేపట్టారు. అప్పన్న పల్లి లోని తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలను, పిల్లలమర్రిలోని సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలను సందర్శించి తరగతుల గదుల్లో విద్యార్థులు చదువుతున్న తీరును, మౌలిక వసతులను పరిశీలించారు. అలాగే డార్మెటరీలు, టాయిలెట్లు తదితర వసతులపై. ఆరా తీశారు. అవసరమైన అభివృద్ధి పనులపై అక్కడి సిబ్బందికి సూచనలు చేశారు. గిరిజన మహిళ శిశు సంక్షేమ శాఖ లో హాస్టల్ రూంలలో డార్మెటరీ కిటికీలకు మెష్ ఏర్పాటు చేయాలని, డోర్ లు,కిటికీలు రిపేర్లు చేపట్టాలని సూచించారు.విద్యార్థినులకు సరి పడా డబుల్ కాట్ బెడ్‌లు, లేవని ప్రిన్సిపాల్ తెలిపారు. బాత్రూంలలో గాలి వెళ్లేందుకు ఎగ్జాస్ట్ ఫ్యాన్‌లో ఏర్పాటు చేయాలని సూచించారు. కిచెన్‌రూం పరిశీలించారు. కూరగాయలు తాజాగా తీసుకొని వండించాలని సూచించారు. పిల్లలమర్రిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ మహిళా డిగ్రీ కళాశాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న వసతులు, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై సమీక్ష జరిపారు. ఈ తనిఖీల నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ విద్యార్థుల భద్రత, అభ్యాసం, మౌలిక వసతుల మెరుగుదల కోసం అధికారులు నిరంతరం నిఘా ఉంచాలని, అవసరమైన చర్యలు వేగంగా చేపట్టాలని సూచించారు.మెనూ ప్రకారం ఆహారం అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్, కలశాలల ప్రిన్సిపాల్ లు ఉన్నారు.

### సామాజిక న్యాయ సమరభేరి సభతో

## కాంగ్రెస్ కార్యకర్తలు నేతల్లో ఫుల్ జోష్

- ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఇంటికి అందించాలి
- కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి
- ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** శుక్రవారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక న్యాయ సమరభేరి సభతో కాంగ్రెస్ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారని వనపర్తి ఎమ్మెల్యే తూడిమేఘా రెడ్డి శనివారం ఒక ప్రకటన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రస్తుతం తెలంగాణలో 119 ఎమ్మెల్యే స్థానాలు ఉన్నాయని అవి నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా 153 కాబోతున్నాయని కాంగ్రెస్ పార్టీకి కష్టపడి పనిచేసే కార్యకర్తలకు రాబోయే కాలంలో మంచి రోజులు ఉంటాయని నామినేటెడ్ పదవుల బర్తీవెంటనే చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇప్పటికే రాష్ట్ర అధినాయకత్వానికి సూచించడం జరిగిందని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను పెంచే విధంగా పనిచేసిన



కార్యకర్తలకు నామినేటెడ్ పదవులకు ఎంపిక చేయనుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఖాతాలో కేవలం 9 రోజుల్లో 9000 కోట్ల రూపాయలను రైతు భరోసా పథకం ద్వారా అన్నదాతల ఖాతాలో జమ చేసిందని ఎమ్మెల్యే తెలిపారు ఈ గొప్ప విజయాన్ని రైతులకు ప్రజలకు కార్యకర్తలు వివరించాలని సూచించారు అలాగే ఇందిరమ్మ ఇండ్లు. ఉచిత విద్యుత్తు. ఆర్టీసీ బస్సు ప్రయాణం. ఆరోగ్య శ్రీ పెంపు. నూతన రేషన్ కార్డుల మంజూరు. పాత రేషన్ కార్డులలో సభ్యుల చేరికలు. వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఎమ్మెల్యే మేఘా రెడ్డి తెలిపారు. సన్న వడ్లు పండించిన రైతులకు రూ : 500 బోనస్ వల్ల ఎంతో మేలు జరుగుతుందన్నారు. వరి ధాన్యం సేకరించిన వెంటనే రైతుల ఖాతాలో నగదు జమ చేయడం జరిగిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. కార్యకర్తలతో కలిసి సామాజిక న్యాయ సభకు వెళ్లడం ఎంతో సంతోషాన్నిచ్చిందని కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చినా తాను ముందుండి పనిచేస్తానని నియోజకవర్గ ప్రజలకు ఇంటి పెద్ద కొడుకుగా.. అన్నగా.. తమ్ముడిగా.. పనిచేసే పెడతానని ఆయన అన్నారు.

## ఆయిల్‌ఫామ్ సాగు లక్ష్యాన్ని సాధించాలి

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్




**నారాయణపేటజిల్లా ప్రతినిది , మేజర్‌న్యూస్:** నారాయణ పేట జిల్లాకు 2025 – 26 ఆర్థిక సంవత్సరానికి గాను ఆయిల్ ఫామ్ సాగు కోసం నిర్దేశించిన 3500 ఎకరాల లక్ష్యాన్ని ఉద్యాన శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధి కారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు సమ న్వయంతో రైతులను గుర్తించి లక్ష్యసాధ నకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉద్యాన శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులతో ఏర్పా టు చేసిన సమావేశంలో ఆయిల్ ఫామ్ సాగుపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ జిల్లాకు నిర్దేశించిన 3500 ఎకరాలకు ఇప్పటి వరకు 54 ఎకరాలలో ఆయిల్ ఫామ్ తోటలను నాటడం జరిగిందని తెలిపారు. ఆయిల్ ఫామ్‌తోటల సాగుపై రాష్ట్ర ప్రభు త్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తే రాష్ట్రస్థాయి ఉన్నత అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించేందుకు వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులను గుర్తించడంతోపాటు వారికి ఆయిల్ ఫామ్ తోటల సాగుతో వచ్చే లాభాల గురించి అవగాహన కల్పించాలని ఆమె సూచించా రు. ఒక్కో మండల వ్యవసాయ అధికారికి 50 ఎకరాల టార్గెట్‌ను కలెక్టర్ నిర్దేశించారు. ఉద్యానశాఖ పథకం అనుసంధానంతో మొక్కల సరఫరా, మొదటి 4 సంవత్స రాల అంతా పంటలకు, రసా యన ఎరువులకు సబ్సిడీ ఉంటుందని ఆమె చెప్పారు. వ్యవసాయ శాఖ ఉద్యాన శాఖ అధికారులు సమన్వ యంతో పనిచేసి వారానికి మూడు రోజుల చొప్పున రైతు వేదికలలో సమావేశాలు ఏర్పాటుచేసి రైతుల వద్ద నుంచి మొక్కలు, డ్రిప్ కొరకు రైతు వాటా డీడీ కట్టించి జిల్లాకు కేటాయించిన ఆయి ల్ ఫామ్ తోటల సాగు లక్ష్యా న్ని వంద శాతం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ సంయుక్త సంచాలకులు రామలక్ష్మి, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ నుండి ప్రత్యేక అధికారి సత్యనారాయణ, జిల్లా ఉద్యానవన పట్టు పురుగుల పెంపకం అధికారి సాయిబాబా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాక ర్,వ్యవసాయ శాఖ డీడీ రాజరత్నం, అన్ని మండల వ్యవసాయ అధికారులు, ఉద్యానవన అధికారులు, విస్తరణ అధికారులు, ఆయిల్ ఫెడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలి

### - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



**గద్వాల ప్రతినిధి మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉత్తమమైన భవిష్యత్తు అందించేందుకు ప్రభుత్వం మౌలిక వసతులు, నాణ్యమైన విద్యా వాతావరణంపై దృష్టి సారించిందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు. గద్వాల్ మండలంలోని దౌదార్‌పల్లి,పరుమాల సమీపంలో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి బాలికల పాఠశాలలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో ఎంతమంది విద్యార్థినిలు ఉన్నారు ?.. వారికి సరిపడా బెడ్స్ (మంచాలు), మరుగుదొడ్లు, స్నానపు గదులు ఉన్నాయా? లేదా ? అని ప్రిన్సిపల్‌ను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నారు ఫలితాలు ఎలా వస్తున్నాయి అనే విషయాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలు నిద్రించే



గదుల్లోకి వెళ్ళి బెడ్స్, ఆహార పదార్థాలు,వంట గదులు, మరుగుదొడ్లు, పాఠ్య పుస్తకాలు, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని,అట్టి విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తెలియజేయాలని ప్రిన్సిపాల్ కి సూచించారు. విద్యార్థులు అన్ని క్రీడల్లో పాల్గొని ప్రతిభను అభివృద్ధి చేసుకునేలా ప్రోత్సహించాలని అన్నారు. ఇందుకోసం పాఠశాలలో నాణ్యమైన క్రీడాసామగ్రి, అవసరమైన సౌకర్యాలు, అన్ని క్రీడలకు అనుకూలమైన మైదాన వాతావరణం ఉండేలా చూడాలని సూచించారు.ప్రతి విద్యార్థి తప్పకుండా యూనిఫాం ధరించాలని తెలిపారు.అన్ని పుస్తకాలు ప్రతి విద్యార్థికి సమంగా అందేలా పంపిణీ చేయాలని సూచించారు. హాస్టల్లో డైట్‌ప్లాన్ అమలును పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఇవ్వాలన్నారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో

మిగతా 2లో

## రైతులకు యూరియా పంపిణీ



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలోని మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో శుక్రవారం మండల రైతులకు,పీఏసీఎస్ చైర్మన్ మాడేమోని నరసింహులు యూరియా బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అవసరమైనంత యూరియా అందుబాటులో ఉందని, ఒక్కబస్తాకు రూ.267 చెల్లించవలసి ఉంటుందని, రైతులు యూరియా గురించి ఆందోళన చెందవలసిన అవసరం లేదని,మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సేవలు రైతులకు ఎప్పుడు అందుబాటులో ఉంటాయని, సింగిల్ విండో ఆధ్వర్యంలో గత యాసంగి వరి ధాన్యాన్ని మండల పరిధిలోని 951మంది రైతులతో 1,30,236బస్తాలు కొనుగోలు చేసిందని.25,97,652కమిషన్ వచ్చిందని, ఇంకా 30,04,000 కమిషన్ రావలసి ఉందని, మండల పరిధిలోని రైతులు ప్రాథమిక సహకార సంఘం సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్లు ప్రతాప్, ఆంజనేయులు, శశిధర్ రెడ్డి, రాజు, కృష్ణయ్య, సెక్రెటరీ హన్మంతు, నవాబుపేట్ మాజీ సర్పంచ్ గోపాల్ గౌడ్, వెంకటయ్య యాదవ్, తాహేర్, వివిధ గ్రామాలకు చెందిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మద్దెలబండలో సెంట్రల్ టీం పర్యటన



**మల్దకల్, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మద్దెలబండ గ్రామములో శనివారం సెంట్రల్ టీమ్ పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. అందులో భాగంగా ఉపాధి హామీ పథకంలో నందు 7 రిజిస్టర్స్, నర్సరీ, హార్టికల్చర్ ప్లాంటేషన్, అవెన్యూ ప్లాంటేషన్, క్యాటిల్ షెడ్లు, 6 గురు జాబ్ కార్డ్స్ చూడడం జరిగింది. గ్రామములోన కొంత మంది ప్రజలను, రైతులను ఉపాధి హామీ పనుల పైన లాభాల గురించి అడిగి తెలుసుకున్నారు. 10 మంది వరకు పెన్షన్ దారులను వారియొక్క పెన్షన్ బుక్కులను పరిశీలించనైనది. ఉపాధి పథకం ద్వారా నిర్మించిన సీసీ రోడ్లను తనికి చేయనైనది. అలాగే వెలుగు సంఘాలతో మాట్లాడడం జరిగింది. వారు తీసుకున్న రుణంతో ఏ ఏ షాపులు పెట్టుకున్నారు, వారి షాపులను విజిట్ చేసి దీనివలన ఎంత ఆదాయం వస్తుంది అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ టీం సభ్యులు రాధికా, బాలమురళి, ఏపీ డి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి, ఎంపీ ఓ రాజశేఖర్, పి ఆర్ ఏ ఈ, ఏ పీ ఓ, ఏపీఎం, ఈసీ, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా పోరాటాలతోనే చిరస్థాయికి మాస్ లైన్ పార్టీ కార్యదర్శి రామచందర్



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** ప్రజాసమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేసిన కామ్రేడ్ జగదీష్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ కార్యదర్శి సిహెచ్ రామచందర్ తెలిపారు. శనివారం మండలంలోని లాల్ కోట గ్రామంలో కామ్రేడ్ జగదీష్ 9వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతు పండించిన పంట గిట్టుబాటు ధర కోసం రైతు కూలీలతో కలిసి పోరాటాలు చేశారని ఆయన గుర్తు చేశారు. గ్రామంలోని సమస్యలపై ప్రజలతో కలిసి పోరాటాలు చేశారని ఆయన తెలిపారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసేందుకు నాయకులు సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. అనంతరం జగదీష్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా అధ్యక్షులు దేవదానం, జిల్లా కార్యదర్శి సాంబశివుడు, బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండన్న, గ్రామస్తులు వెంకటేష్, చిలుకటి నరసింహులు ,వాటర్ కొండన్న, పర్దిపూర్ గోపాల్, జీవన్, నరసింహులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నా మాటలను వక్రీకరిస్తే సహించేది లేదు

### - చంద్రబాబు కోవర్టులని వాళ్లనే అన్నాను
### - నాయకులను గురించి ఎక్కడా మాట్లాడలేదు
### - విపక్ష నేతల పై ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఫైర్



**జడ్చర్ల అర్బన్, మేజర్‌న్యూస్:** బనకచర్ల ప్రాజెక్టు విషయంలో చంద్రబాబు నాయుడు కోవర్ట్ లు తెలంగాణలో ఉన్నారని తాను చేసిన వాఖ్యలు కేవలం కాంట్రాక్టర్లను ఉద్దేశించి మాత్రమే తాను చెప్పానని, నాయకులను గురించి తాను ఎలాంటి కామెంట్స్ చేయలేదని తన మాటలను వక్రీకరిస్తే సహించేది లేదని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు. తను సమావేశంలో మాట్లాడిన వీడియోను చూడకుండానే కొందరు విపక్ష నేతలు తాను నాయకుల ఉద్దేశించి కోవర్టులంటూ మాట్లాడానని తప్పుడు ప్రచారం చేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడుకి సంబంధించినటువంటి వ్యక్తులు కాంట్రాక్టర్లుగా పని చేస్తున్నారని, వారు ఇరిగేషన్ ప్రాజెక్టులు, పెద్దపెద్ద రోడ్డు కాంట్రాక్టర్లు, హైదరాబాదులో దందాలు చేస్తున్నారని వారిని టైట్ చేస్తే వారే వెళ్లి చంద్రబాబునాయుడి కాళ్లు పట్టుకొని బనకచర్ల ప్రాజెక్టు ఆపుతారని మాత్రమే చెప్పానని స్పష్టం చేశారు. తను వ్యక్తి గతంగా ఏ నాయకుడు గురించి మాట్లాడలేదనీ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి పక్షానాయకుడు కేటీఆర్‌తో సహా కొంతమంది ఇతర నాయకులు తాను చేసిన వ్యాఖ్యలను వక్రీకరిస్తూ చంద్రబాబు నాయుడు కోవర్ట్ అని సీఎం రేవంత్ రెడ్డిని తను పరోక్షంగా వ్యాఖ్యానించినట్లు చెప్పడం సరికాదని తీవ్రంగా హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి టిడిపి నుంచి వచ్చిన కారణంగా చంద్రబాబు నాయుడు కోవర్ట్ అయితే బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ కూడా టిడిపి నుంచి వచ్చారనే విషయాన్ని గుర్తు గుర్తుపెట్టుకోవాలని సూచించారు. ఈ విషయంగా తాను చేసిన వీడియోను చూసి ఆ తర్వాతే దాని గురించి మాట్లాడాలని తన వీడియోను చూడకుండా మాట్లాడడం సబబు కాదని ఆయన హితవు పలికారు. తాను కేవలం కాంట్రాక్టర్ల గురించే మాట్లాడానని స్పష్టం చేశారు. ఈ వివాదంలో సీఎంను లాగకండి అని ఆయన కోరారు. తను మాట్లాడిన వీడియోను చూడకుండా తప్పుడు వ్యాఖ్యానాలను చేస్తే సహించేదే లేదని అనిరుధ్ రెడ్డి హెచ్చరించారు.

## మానసిక ప్రశాంతత కోసం ధ్యానం అవసరం - వీసీజిఎన్ శ్రీనివాస్



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** పాలమూరు యూనివర్సిటీలో ఎన్ఎస్ఎస్ఎల్ ,కన్హా శాంతి వనం ఇన్స్టిట్యూట్ సంయుక్తంగామూడు రోజుల హార్ట్ ఫుల్ నెస్ మెడిటేషన్ ప్రోగ్రామ్ శనివారం ముగిసింది. ముగింపు వేడుకలకు ముఖ్య అతిధి గా హాజరై మాట్లాడుతూ బోధన, బోధనేతర ఆరోగ్యంగా ఉండాలని, ధ్యానం, యోగా ద్వారా మానసిక ఒత్తిడి జయించవచ్చునని, మానసిక ప్రశాంతత కోసం ధ్యానం అవసరం అని, క్రమం తప్పకుండ ధ్యానం, యోగా అభ్యసనం చెయ్యాలని అన్నారు.ముఖ్య వక్త కృష్ణారావు మాట్లాడుతూ,హృదయాన్ని శుద్ధి చేసుకోవాలని, కోరికలు లేకుండా ఆధ్యాత్మిక శూన్య హృదయం ఉన్నప్పుడు భగవంతుడు మన ప్రార్ధన ఆలకిస్తాడని,నిస్వార్థం గా, సమాజ హితం కోసం యువత పాటుపడాలని, ధ్యానం ను నిత్యకృత్యంగా చేస్తే భగవంతుని సేవ లో నిమగ్నం అవుతామని అన్నారు.ఉదయం బోధన బోధనేతర సిబ్బంది పోలారిటీ ప్రాసెస్ చేయించి, గొప్ప అనుభూతి కలిగించిన మాధవ మోహన్ . కార్యక్రమంలో కన్వీనర్ డాక్టర్ చంద్ర కిరణ్ ,ప్రోగ్రామ్ అధికారులు, హార్ట్ ఫుల్ ఫౌండేషన్ ప్రతినిధులు రామ్ రెడ్డి,మోహన్ ,అధ్యాపకులు, అధ్యాపకేతరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలి

(మొదటిపేజీ తరువాయి)

బాగా చదివి, మంచి స్థాయికి ఎదిగి, తాము చదువుకున్న పాఠశాలలు, కళాశాలలకు గౌరవం తీసుకురావడమే కాకుండా,తమ భవిష్యత్తు కోసం సహకరిస్తున్న ప్రభుత్వానికి కూడా మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అలివేలు, అనీల, పాఠశాల సిబ్బంది, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మొహర్రం వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలి



**మిడ్జిల్ మేజర్ న్యూస్:** మండలంలో మొహర్రం వేడుకలను ప్రజలందరూ ఐక్యంగా ఉండి శాంతియుతంగా జరుపుకోవాలని తాహశీల్దార్ పులి రాజు, ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఉన్న తహసిల్దార్ కార్యాలయంలో మొహర్రం వేడుకల గురించి శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండల పరిధిలోని బొయిన్ పల్లి ,మిడ్జిల్ ,వడియాల్ ,మున్ననూర్ ,వల్లభురావు పల్లి ,రాణిపెట్, కొతూర్, వెలుగొమ్ముల వివిధ గ్రామాలలో రెండు మూడు గ్రామాలూ కలిసి వేడుకలను జరుపుకోవడం అనవతిగా ఉండడంతో ఆ గ్రామాలవారు జాగ్రతగా ఉండాలన్నారు. ఎటువంటి ఆవంచనియ సంఘటనలు జరగకుండా, పీర్ల దగ్గరికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు కల్పించడం జరుగుతుందని తెలిపారు. త్రాగునీటి సమస్యకు విద్యుత్ లైట్లు ఎలాంటి అంతరాయం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గీతాంజలి ,మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి, మాజీ యం.పి.టి.సి గౌస్, మాజీ సర్పంచ్ శారద వెంకటయ్య, పీర్లమసీద్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**మదనపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండలం కోన్నూరు గ్రామానికి చెందిన గజ్జల చిన్న వెంకటన్న గుండెపోటుతో మరణించాడు. విషయం తెలుసుకున్న వనపర్తి జిల్లా బీసీ పొలిటికల్ జేఏసీ ఉపాధ్యక్షులు గుడూషా గజ్జల చిన్న వెంకటన్న కుటుంబానికి తన వంతు సహాయంగా 3000 రూపాయలు ఫ్రెండ్స్ యువజన సంఘం సభ్యుల ద్వారా ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వాకిటి బాలరాజు, మొగిలన్న, నాయిని రాము తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు వర్ష కాలం కావడంతో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత మరియు వ్యాధులపై అవగాహన " అనే అంశము గురించి పీహెచ్ సీ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పి నారాయణ విద్యార్థులకు ఆరోగ్య విద్య ఇవ్వడము జరిగినది. వ్యక్తిగత పరిశుభ్రత ' మరియు పరిసరాల పరిశుభ్రత లోపించడం వలన వచ్చే అంటువ్యాధులు అనగా డయేరియా ,అతిసార వ్యాది ,టైపాయిడ్ ,కండ్లకలక , గజ్జి తామర ,పిప్పిపళ్ళు ,మొదలగునవి రాకుండా తీసుకోవలసిన ఆరోగ్య నియమాలను తెలియుజేయడం జరిగినది.ఈ కార్యక్రమము లో కేజీబీవి ప్రిన్సిపాల్ శ్రీమతి స్వాతి మరియు హెల్త్ సూపర్ వైజర్ శ్రీమతి క్రిష్ణమ్మ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

### - కేసు నమోదు ఎస్సై బి నరేష్

**తెలకపల్లి మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది స్థానిక ఎస్సై బి నరేష్ అందించిన వివరాల ప్రకారం లింగాల మండలం బాకారం గ్రామానికి చెందిన దోరెడ్డి సాలయ్య(46) అనే వ్యక్తి రంగారెడ్డి జిల్లా మహేశ్వరం గ్రామానికి వలస వెళ్లి అక్కడే కూలి పని చేసుకుని కుటుంబతో నివసిస్తున్నాడని జూన్ 30న పీర్ల పండుగ కోసం తెలకపల్లి మండలం బొప్పల్లికి వెళ్లి వస్తానని కుటుంబ సభ్యులతో తెలిపి ఈనెల 1న తన ద్విచక్ర వాహనం %ూా-29 దీజీ%-7733 (ఫ్యాషన్ ప్రో) పై కల్వకుర్తి నుండి తెలకపల్లి వైపు వస్తుండగా, గౌరారం గ్రామ శివారు లో, కాటన్ గోదాం దగ్గరలో, అతివేగంగా, అజాగ్రత్తగా తన బైకుని నడిపి ప్రమాదవశాత్తు తనంతట తాను కిందపడి తీవ్ర గాయాలు కావడంతో గమనించిన గౌరారం గ్రామానికి చెందిన నాగరాజు అనే వ్యక్తి 108 అంబులెన్స్ వాహనంలో చికిత్స నిమిత్తం నాగర్కర్నూల్ జిల్లా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఈనెల 3న మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుని కూతురు దోరెడ్డి చంద్రకళ శనివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి నరేష్ తెలిపారు.

## జూనోసిస్ డే సందర్భంగా పెంపుడు జంతువులు కుక్కలకు, పిల్లులకు ఉచితంగా రెబిస్ టికా

**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ నాగర్‌కర్నూల్ వారి కార్యాలయంలో ఎంఎల్‌ఏ క్యాంప్ కార్యాలయం ప్రక్కన పెంపుడు జంతువులు కుక్కలకు మరియు పిల్లులకు ఉచితంగా రెబిస్ టికా కార్యక్రమము ఆదివారం నిర్వహించనున్న ట్లు జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి బి. జ్ఞాన శేఖర్ ప్రకటనలో తెలిపారు జూనోసిస్ డే సందర్భంగా జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ నందు ఉదయం 9.00 నుండి మధ్యాహ్నం 12.30 వరకూ పెంపుడు కుక్కలకు మరియు పిల్లులకు ఉచితంగా రెబిస్ వ్యాక్సినేషన్ చేయబడును కావున అందరూ పెంపుడు యజమానులు వారి పెంపుడు జంతువులకు వాక్సినేషన్ చేయిచుకోగలరు రాబిస్ లక్షణాలు అభివృద్ధి చెందిన తర్వాత, జంతువులు మరియు మానవులలో ఇది దాదాపు ఎల్లప్పుడూ ప్రాణాంతకం అయితే, రాబిస్ టీకా ద్వారా పూర్తిగా నివారించబడుతుంది ఈ సదావకాశాన్ని పెట్ లవర్స్ అందరూ తప్పకుండా సద్వినియోగి0చుకోగలరు.

## ఉత్తమ ఉపాధ్యాయులను అభినందించిన కలెక్టర్



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన విద్యాశాఖ సమీక్ష సమావేశంలో రాష్ట్ర స్థాయిలో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం, హైదరాబాద్‌లో బెస్ట్ టీచింగ్ ప్రాక్టీసెస్ పై పవర్ పాయింట్ ప్రదర్శన చేసిన టీచర్ గాజుల వెంకటేష్, టీచర్ రఘు రాం, టీచర్ షఫీ జిల్లా కలెక్టర్ అభినందించారు. ఉపాధ్యాయులు గాజుల వెంకటేష్ గారు మాట్లాడుతూ బాలుర ప్రాథమిక పాఠశాల ఉప్పునుంతలలో ఇంగ్లీష్ మీడియంలో బోధనోపకరణాలతో కృత్యాధార పద్ధతిలో అర్థవంతమైన బోధన చేయడం, స్పోకెన్ ఇంగ్లీష్, గురుకుల పాఠశాలల ప్రవేశాల కోసం ప్రత్యేక తరగతులు, పాఠశాల నుంచి ప్రతి సంవత్సరం గురుకుల సీట్లు సాధిస్తూ ఇప్పటివరకు 49 గురుకుల సీట్లు సాధించడం, తన ఇద్దరు పిల్లలను తాను పనిచేస్తున్న ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించడంతో పాటు ఉపాధ్యాయులు అందరు అంకితభావంతో పనిచేయడంతో విద్యార్థుల సంఖ్య 20 నుంచి 90 కి పెంచడం జరిగిందని, ఆన్లైన్ తరగతుల విని రాష్ట్ర వ్యాప్తంగా వందల మంది విద్యార్థులు గురుకుల సీట్లు సాధించారని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్న వీరిని గౌరవ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ అభినందించారు.

## ఈవీఎం గోదాముల దగ్గర కట్టుదిట్టమైన భద్రత : జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని ఈవీఎంలు భద్రపరిచిన గోదాము కట్టుదిట్టమైన భద్రత నడుమ ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. శనివారం ఆర్డీవో కార్యాలయం వెనక ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదాము ను నెలవారీ తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి పరిశీలించారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా గోదాం వద్ద భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల భద్రతా వ్యవస్థను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును తనిఖీ చేసి సమగ్ర నివేదికను సమర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో శనివారం నెలవారి తనిఖీ లు చేసినట్లు వివిధ రాజకీయ వివరించారు తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## కేకే రెడ్డి ఉన్నత పాఠశాల విద్యార్థి బాసర త్రిబుల్ ఐటీ కి ఎంపిక



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని కేకే రెడ్డి ఉన్నంత పాఠశాల విద్యార్థి ఎండి ఫైజాన్ బాసరలో త్రిబుల్ ఐటీ లో సీటు సాధించాడు శుక్రవారం వె లు బడిన ఫలితాల్లో ఎండి ఫైజాన్ త్రిబుల్ ఐటీ లో ఎంపికయ్యాడు ఈ విద్యార్థికి పదో తరగతిలో 566 మార్కులు రావడం జరిగింది ఎంపిక అయిన ఫైజాన్ ను పాఠశాల కరస్పాండెంట్ కే లక్ష్మారెడ్డి ప్రిన్సిపాల్ కె.కార్తీక్ కుమార్ ఉపాధ్యాయులు ఎండి పాషా విష్ణువర్ధన్ గౌడ్ రాజు తదితరులు అభినందించారు

## దేశ వికాసం, జిల్లాలు రాష్ట్రాల అభివృద్ధిపైనే ఆధారపడి ఉంటుంది

- జల జీవన్ మిషన్ అభియాన్ పథకం పక్కాగా అమలు కావాలి
- నీతి ఆయోగ్ ఉప కార్యదర్శి అరవింద్ కుమార్



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** భారతదేశ వికాసం అనేది జిల్లాలు, రాష్ట్రాల వికాసం పైనే ఆధారపడి ఉంటుందని నీతి ఆయోగ్ ఉప కార్యదర్శి న్యూఢిల్లీ అరవింద్ కుమార్ అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ముఖ్యంగా ప్రజలకు తాగు, సాగు నీరు క్షేత్ర స్థాయిలో ఏ విధంగా అందుతుంది, వాటి నాణ్యత ప్రమాణాలు ఎలా వున్నాయి అనే విషయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక ఇచ్చేందుకు న్యూఢిల్లీ నుండి కేంద్ర కమిటీ శనివారం వనపర్తి జిల్లాను సందర్శించింది. కేంద్ర ప్రభుత్వం నీతి ఆయోగ్ ద్వారా కమిటీ బృందాలను ఏర్పాటు చేసి దేశంలోని ఆయా రాష్ట్రాల్లో పర్యటించి జల్ జీవన్ మిషన్ అభియాన్ ఏ విధంగా అమలవుతుంది అనే విషయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవిక నివేదికను ఇచ్చేందుకు ఏర్పాటు చేసిన బృందాలలో 28వ బృందం శనివారం వనపర్తి జిల్లాను సందర్శించింది. ఈ బృందానికి నీతి ఆయోగ్ డిప్యూటీ సెక్రెటరీ అరవింద్ కుమార్ నాయకత్వం వహించగా డిప్యూటీ డైరెక్టర్ సెంట్రల్ వాటర్ కమిషన్ అరుణ్ కుమార్, సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ సైంటిస్ట్ పి. యాదయ్య సహాయకులుగా ఉన్నారు. కేంద్ర బృందానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కలెక్టరేట్ లో స్వాగతం పలికారు. అనంతరం సమావేశ మందిరంలో సమావేశం ఏర్పాటు చేసి వనపర్తి జిల్లాలో మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు అందిస్తున్న తాగు నీరు విధానం, అవాంతరాలను అధిగమించేందుకు చేపట్టిన చర్యల పై ప్రొజెక్టర్ ద్వారా, నివేదిక రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సెక్రెటరీ అరవింద్ కుమార్ మాట్లాడుతూ 2047లో భారత దేశాన్ని అన్ని రంగాల్లో వికసిత దేశంగా చూసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమాలు క్షేత్ర స్థాయిలో ఏ విధంగా అమలు అవుతున్నాయి, ప్రజల జీవన ప్రమాణాలు ఏ విధంగా అభివృద్ధి అవుతున్నాయి అనే విషయాలను తెలుసుకొని నివేదిక ఇచ్చేందుకు వనపర్తి జిల్లాలో శని, ఆదివారం రెండు రోజులు పర్యటించనున్నట్లు తెలిపారు. వనపర్తి జిల్లాలోని అచ్యుతాపుర్, ఖాసిం నగర్, కానాయపల్లి మంచినీటి శుద్ధి కేంద్రం, రాజీవ్ భీమా లిఫ్ట్ ఇరిగేషన్ 2 వ కెనాల్ ను సందర్శించి జిల్లా ప్రజలకు తాగు నీరు ఎలా ఇస్తున్నారు, నాణ్యత ప్రమాణాలు ఏవిధంగా ఉన్నాయి, సమస్యలు వస్తె ఏ విధంగా అధిగమిస్తున్నారు అనే విషయాలను తెలుసుకోడానికి రావడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ఇంటింటికి శుద్ధమైన తాగు నీరు ఇవ్వడం జరుగుతుందని, ఓవర్ హెడ్ ట్యాంకులను నెలలో మూడు సార్లు శుభ్రంచేసేవిధంగా అక్కడే రిజిస్టరు పెట్టించడం జరిగిందన్నారు. అదేవిధంగా వ్యవసాయానికి అత్యధికంగా సాగు నీరు ఇస్తున్నట్లు తెలిపారు. వర్షాల వల్ల చెరువులు కుంటలు నింపుకోవడమే కాకుండా పై నుంచి వచ్చేనదీ ప్రవాహం వల్ల రిజర్వాయర్లు, చెరువులు నింపుకోవడం జరుగుతోందన్నారు. భూగర్భ జలాలు పెంచేందుకు వాటర్ కన్సర్వేషన్, వాటర్ షెడ్, రూఫ్ టాప్ హార్వెస్టింగ్ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలు గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. వేసవి కాలంలో కొంత నీటి సమస్య ఏర్పడితే పరిష్కరిం చేందుకు బోరు బావులు సిద్ధంగా ఉంటాయని వివరించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, మిషన్ భగీరథ ఎస్. ఈ వెంకటరమణ, ఇరిగేషన్ ఎస్. ఐ శ్రీనివాస్ రెడ్డి, మిషన్ భగీరథ ఈ. ఈ మేఘా రెడ్డి, పి.డి. డిఆర్డీఓ ఉమాదేవి ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులను అరెస్టు చేయడం సరికాదు

- డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగపూర్ మధు




**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం శుక్రవారం సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తే అరెస్టులు చేయడం సరికాదని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగపూర్ మధు అన్నారు. శనివారం కల్వకుర్తి నియోజకవర్గం డివైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చలో సచివాలయం ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తే అరెస్టులు చేయడం సరికాదని ఆయన అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చిందనీ. కానీ ఇప్పటివరకు కేవలం గత ప్రభుత్వ నోటిఫికేషన్లతో కలిపి 55 వేల ఉద్యోగాలను మాత్రమే భర్తీ చేసిందన్నారు. ఇంకా 1,45,000 ఉద్యోగాలను భర్తీ చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందన్నారు. అదేవిధంగా జాబ్ క్యాలెండర్ ను నామమాత్రంగా ప్రకటించి అమలు చేయడం లేదన్నారు. గత బిఆర్ఎస్ చేసిన తప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా కాలయాపన చేస్తూ నిరుద్యోగులను మోసం చేస్తుందన్నారు. స్పష్టమైన జాబ్ క్యాలెండర్ ని ప్రకటించి అమలు చేయాలని, తక్షణమే ఉద్యోగాల భర్తీకై నోటిఫికేషన్స్ వేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేంతవరకు నిరుద్యోగ యువతకు ప్రతి ఒక్కరికి 4వేల నిరుద్యోగ భృతిని ఇస్తామని చెప్పి నేటికీ బడ్జెట్లో నిధులు కేటాయించకుండా అసలు నిరుద్యోగభృతి అనేపేరు ప్రస్తావించకుండా నిరుద్యోగులను నిర్లక్ష్యం చేస్తుందన్నారు. అనేక ఆశలతో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన నిరుద్యోగులను నేడు రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా కాలం వెళ్లదీస్తుందన్నారు. సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, ఎస్ఎఫ్ఐ నాయకులు రామానుజన్, డివైఎఫ్ఐ నాయకులు హుస్సేన్, పౌర్ణమి తదితరులు ఉన్నారు.

## 5 గురికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

- ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి
- బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నామాజీ



**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** అనారోగ్యంతో చికిత్సలు పొందిన బాధితులు 5 గురికి సిఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరు అయిన చెక్కులను బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ పంపిణీ చేశారు. దేవేంద్రమ్మకు 60 వెలు, మల్లేష్‌కు 37వేల5 వందలు,శివలీలకు 18 వెలు, జాముని రాణికి 12 వెలు, సంతోషమ్మకు 10వేల 5వందల చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా నామాజీ మాట్లాడుతు ప్రజల కోసం అమలు చేసే ప్రభుత్వ పతకాలను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని అన్నారు. అనారోగ్యంతో చికిత్స పొందినందున వారికి సిఎం రిలీఫ్‌ఫండ్ కింద కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, పాలమూరు ఎంపిడికే అరుణ సహకారంతో మంజూరు అయ్యాయని తెలిపారు. పేద వ్యక్తికి సిఎం రిలీఫ్ ఫండ్ కింద ఆర్థిక సహాయం అందించిన వారికికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పతకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ, పట్టణ అధ్యక్షుడు పి.వినోద్ కుమార్, మాజీ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య, శ్రీనివాస్, పవాడి మహదేవ్, కుమారస్వామి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఖాసిం పీర్ల సవారి



**అమరచింత, మేజర్ న్యూస్:** మొహరం వేడుకలను పురస్కరించుకుని అమరచింత మునిసిపాలిటీలోని వివిధ వార్డులలోనీ మసీదులలో పీర్లను మసీదుల నిర్వాహకులు నెలకొల్పారు. గత ఎనిమిది రోజులుగా పీర్ల మసీదులలో భక్తుల సందడి నెలకొన్నది. విద్యుత్ అలంకరణలతో మసీదులను అలంకరించారు. శనివారం తెల్లవారుజామున పట్టణంలోని వివిధ వార్డులలో ఖాసిం పీర్ల సవారి జరిగింది. కుల మతాలకు అతీతంగా ప్రజలు పాల్గొని రాత్రివేళల యందు మసీదు ముందర తవ్విన అలాయ్యి (గుండం) దగ్గర కోలాటాలతో, బొడ్డెమ్మలతో ఆటపాటలతో ఆడుతూ వేడుకలలో పాల్గొన్నారు. మండల పరిధిలోని నందిమల్ల, మస్తీపూర్, చంద్రఘడ్ గ్రామాల నుంచి ఖాసిం కాసిం పీర్లు అమరచింత పట్టణానికి చేరుకుని వివిధ మసీదుల దగ్గర అలై బలై తీసుకోవడం జరిగింది. పట్టణంలోని జివిఎస్ నగరంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఖాసిం పీర్ల సవారిని, అలై బలైలను తిలకించారు.

## అప్పాయిపల్లిలో స్వచ్ఛ సర్వేక్షన్ టీం పర్యటన



**లింగాల, మేజర్ న్యూస్:** పారిశుధ్యంపై అవగాహన కల్పించడంతో పాటు గ్రామ, పట్టణాలలో పరిశుభ్రత ప్రమాణాలు పెంచడానికి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ చేపట్టిన కార్యక్రమంలో భాగంగా కేంద్ర స్వచ్ఛ సర్వేక్షన్ బృందం శనివారం అప్పాయిపల్లిలో పర్యటించింది. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను తనిఖీ చేశారు. గ్రామంలో ప్రధాన రహదారులు ,అంతర్గత రోడ్లు, మురుగు కాలువల శుభ్రత, వ్యక్తిగత మరుగుదొడ్లు, ఇంకుడుగుంతలు, సానిటేషన్ వంటివి పరిశీలించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగం, ఇంకుడు గుంతలు, కంపోస్ట్ షెడ్ ప్రయోజనాలను గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలను ఏ మేరకు గ్రామీణులు సద్వినియోగం చేసుకుంటున్నారు అడిగి తెలుసుకున్నారు.పల్లె దవఖానా ద్వారా అందుతున్న వైద్య సేవలు ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం, మరుగుదొడ్ల వినియోగం గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, ఎస్‌బిఎం కోఆర్డినేటర్ ఉషన్న, లింగమయ్య, సిడిపిఒ దమయంతి, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, ఏపీఓ ఇమామ్ అలీ ,ఐసిడిఎస్ సూపర్వైజర్ గిరిజ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు వరి బోనస్ నగదును తక్షణమే జమచేయాలి : మాజీ ఎంపీటీసీ జి.బలరాంరెడ్డి



**మక్తల్ మేజర్‌న్యూస్:** గత యాసంగి సీజన్‌కు సంబంధించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి మూడు నెలలు గడిచినప్పటికీ నేటికీ రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులను జమ చేయలేదని, తక్షణమే రైతుల ఖాతాల్లో నగదును జమ చేయాలని బిజెపి నాయకులు, మాజీ ఎంపీటీసీ జి.బలరాంరెడ్డి డిమాండ్ చేశారు. రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఆయన అన్నారు. రైతులకు మూడు విడతల రైతు భరోసాను ఎగ్గొట్టిన ప్రభుత్వం రైతులను తీవ్ర సంక్షోభంలోకి నెట్టిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల రైతుల ఖాతాల్లో ఒక విడత రైతు భరోసాను జమచేసి కంటి తుడుపు చర్యలకు దిగిందన్నారు. రైతు భరోసాతో ప్రలోభ పెట్టి రుణమాఫీ, వడ్ల బోనస్, యూరియా కొరత వంటి అంశాలను విస్మరించిందన్నారు. తక్షణమే ప్రభుత్వం పూర్తిస్థాయిలో రుణమాఫీని చేయడంతో పాటు రైతులకు అవసరమైన యూరియాను పంపిణీ చేయాలన్నారు. లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామని ఆయన హెచ్చరించారు.

## నేడు ఆదివారం నిత్యా అన్నదానం ఉండదు

**అచ్చంపేట మేజర్ న్యూస్:** అచ్చంపేట మండల పరిధిలోగల శ్రీశైలం ఉత్తర ద్వారంశ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో నేడు ఆదివారం రోజు ఆషాఢశుద్ధ తొలిఏకాదశి పండుగ పర్వదిన సందర్భంగా నిత్యాన్నదానమును ఒకరోజు మాత్రం మూసివేయడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వాహణాధికారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉమామహేశ్వరం కొండకింది నుంచి కొండపై వరకు భక్తులకు యాత్రికులకు అచ్చంపేట డిపో వారిచే ప్రత్యేక ఆర్టీసీ బస్సులను నడుపుతున్నారని భక్తులు ఈ విషయాన్ని గమనించి ఆర్టీసీ వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సుల్లో ఉమామహేశ్వర దేవస్థానం చేరుకుని స్వామివారిని దర్శించుకోవాలని తెలిపారు.

# చినుకు పడితే చిత్తడే..

### - జిల్లా కేంద్రంలో అధ్వాన్నంగా అంతర్గత రోడ్లు
### - పట్టింపులేని అధికారులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లా కేంద్రంలో ఉన్న అంతర్గ త రోడ్ల పరిస్థితి వర్ణనాతీతం చినుకు పడితే చాలు రోడ్లు చిత్తడిఅవుతున్నాయి. అడుగుకో గుంత ఏర్పడి వర్షం నీరు నిలిచి ప్రజలు వాహన దారులు వెళ్ళడానికి నానా అవస్థలుపడుతున్నారు.పేరుకే మున్సిపాలిటీ అయినా జిల్లాఈ కేంద్రం అయివుండి కూడా అంతర్గత రోడ్లు అధ్వా న్నంగా ఉండడం శోచనీయ మని ప్రజలు వాపోతున్నారు.పట్టణంలోని ప్రధాన రోడ్లు ఎస్పి కార్యాలయం నుంచి వీర సావర్కర్ చౌరస్తా అక్కడి నుంచి చిన్న పిల్లల ఆస్పత్రి,జిల్లా ఆస్పత్రి నుంచి పళ్ళ బ్రిడ్జి వరకు రోడ్లు అధ్వాన్నంగాఉన్నాయి.రోడ్లపై నీరు నిలిచి ప్రధానంగా ఆస్పత్రుల ముందు దుర్వాసనతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే ప్రధా నమైన సరాఫ్ బజార్ నుంచి శివాజీ నగర్ పళ్ల బ్రిడ్జి వరకు రోడ్డు అధ్వాన్నంగా మారి గుంతలు ఏర్పడి పజలు నానా అవస్థలుపడుతున్నారు. కాగా బహార్ పేట, పళ్ల, సింగార్ బేస్, అశోక్ నగర్ శ్రీ నగర్ కాలని, పళ్ల, హరిజన వాడతో పాటు అన్ని వార్డుల్లో అంత ర్గత రోడ్లు అధ్వాన్నంగా తయారై ప్రజలుఇబ్బందులకు గురవుతున్నారు. గత పాలకులు, అధికారుల నిర్లక్ష్యంతో రోడ్లు అధ్వాన్నంగా తయారై మరమ్మతులకు నోచుకోక అవస్థలు పడాల్సి వస్తోందని ప్రజలు వాపోతున్నారు. వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఇబ్బందులు తీర్చాలని కోరుతున్నారు.

**అధికారులు నిర్లక్ష్యం వీడాలి - బిజెపి పట్టణ అధ్యక్షుడు వినోద్**



నారాయణపేట పట్టణంలో కురుస్తున్న చిన్నపాటి వర్షాలకే రోడ్లు అధ్వాన్నంగా తయారైనాయని వెంటనే మరమ్మతులు చేపట్టాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు పి.వినోద్ కుమార్ డిమాండ్ చేశారు.గత పాలకుల అవినీతి వల్ల రోడ్లు అధ్వాన్నంగా తయారయ్యాయని విమర్శిం చారు.దానికి తోడు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిం చడంతో కనీస మరమ్మతులకు నోచుకోక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదనవ్యక్తం చేశారు. పట్టణంలో మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులు చేసి మరమ్మతు లు చేయక పోవడంతో గల్లిల్లో రోడ్లు అధ్వాన్నంగా మారి ప్రజ లు ఇబ్బందులు పడుతున్నా రన్నారు.వెంటనే పట్టణం లోని అంతర్గత రోడ్లు మర మ్మతు చేయాలని జిల్లా కలె క్టర్ దృష్టి సారించాలనీ కోరారు.

# రైతులకు ట్రాన్స్ఫార్మర్, మెటీరియల్‌ను అందజేయాలి



**కొల్లాపూర్, మేజర్ న్యూస్.** కొల్లాపూర్ నియోజక వర్గంలోని రైతులకు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ మెటీరియల్‌ను అందజేయాలని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. నాగర్ కర్నూల్ కలెక్టరేట్‌లో శనివారం రైతులతో కలిసి కలెక్టర్ బాదావత్ సంతోష్‌కు మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజుల్లో రైతులకు ట్రాన్సఫార్మర్స్ అందజేయకుంటే సబ్‌స్టేషన్‌లను ముట్టడిస్తాం అని హెచ్చరించారు. రైతులు డీడీలు కట్టడంతో వచ్చిన ప్రతి ట్రాన్స్ఫార్మర్ ను సబ్ స్టేషన్ లో జమ చేయడం చాలా దారుణం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కావొస్తున్నా కొల్లాపూర్ నియోజకవర్గంలో నేటి వరకు రైతులకు ట్రాన్సఫార్మర్స్ ఇయ్యడం లేదు అని అన్నారు. వానాకాలం సీజన్ ప్రారంభం అయిన కూడా అధికారులు రైతులకు ట్రాన్స్ఫార్మర్ పంపిణీ చేయడం లేదని ఆరోపించారు. రైతులకు రైతు భరోసా సరిగ్గా పడలేదని, శాటిలైట్ ఆధారంగా రైతులకు నష్టం జరిగింది అని కొల్లాపూర్ నియోజక వర్గంలో చిన్న కారు రైతులు దాదాపు 6000 మంది రైతులకు రైతుభరోసా అందలేదన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని పెద్దకొత్తపల్లి, కొల్లాపూర్, కోడేరు మండలాలలో ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ లో ట్రాన్స్ఫార్మర్‌లను వెంటనే రైతులకు అందించాలి అని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దూరెడ్డి రఘువర్ధన్ రెడ్డి, రాజశేఖర్ గౌడ్, రాజ వర్ధన్ రెడ్డి, చెన్నయ్య వారితో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియలో బిఎల్ఓల పాత్ర ఎంతో కీలకం

### - ఫామ్ నెంబర్ 6 7 8 లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి
### - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** ఎన్నికల ప్రక్రియలో బూత్ స్థాయి అధికారుల(బీఎల్వోల) పాత్ర ఎంతో కీలకమని, బివిఎల్ఓలందరూ ఫామ్ 6, 7, 8 లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బిఎల్ఓలకు జులై 3వ తేదీ నుండి జులై 10వ తేదీ వరకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో బిఎల్ఓ లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో బూత్ స్థాయి అధికారుల (బీఎల్‌వో) పాత్ర ఎంతో కీలకమని, బివిఎల్ఓలందరూ ఫామ్ 6, 7, 8 లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రతి ఒక్క బిఎల్ఓ తమ వద్ద ఎలక్టరల్ రోల్ కలిగి ఉండాలని సూచించారు. ప్రతి బిఎల్వో తమ పరిధిలోని కోట్లలో డూప్లికేట్ ఓట్లు ఏమైనా ఉంటే తొలగించాలని, అదేవిధంగా కొత్త ఓటర్లను ఫామ్ 6 ద్వారా ఎన్రోల్ చేయాలని సూచించారు. ఎవరైనా వ్యక్తులు చనిపోతే



వారి ఓట్లను కూడా గుర్తించి తొలగించాలని సూచించారు. ఎవరైనా ఫామ్ 6 ద్వారా కొత్తగా ఓటు హక్కు కోసం నమోదు చేసుకుంటే, వారికి గతంలో ఎక్కడైనా ఓటు ఉంటే ఫాం 6 అనుమతించవద్దని చెప్పారు. ఓటర్ అప్లికేషన్లను స్వతహాగా ఆన్లైన్‌చేసే ప్రక్రియను బిఎల్వోలు నేర్చుకోవాలన్నారు. ఈ అంశాలకు సంబంధించి ఏమైనా అనుమానాలు ఉంటే ఇక్కడే శిక్షణ కార్యక్రమంలో నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ బిఎల్ఓ లకు వివరించారు ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసిల్దార్ రమేష్ రెడ్డి, శిక్షణ అధికారులు, ఇతర ఎన్నికల అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఘనంగా ఆషాఢ మాస గోరింటాకు ఉత్సవాలు



**మఖ్తల్ మేజర్ న్యూస్** పట్టణ కేంద్రంలో వెలసిన వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆషాఢ మాసం సందర్భంగా ఆర్య వైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో సామూహిక గోరింటాకు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు ఒకరికొకరు గోరింటాకు పెట్టుకున్నారు. ఆషాఢ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు.. పాఠశాలకు కుర్చీల వితరణ





**మక్తల్ మేజర్ న్యూస్** పట్టణ కేంద్రంలోని శిశు మందిర్ విద్యాలయానికి ప్రముఖ వ్యాపారవేత్త, వట్టం రవి కన్వెన్షన్ హాల్ అధినేత వట్టం రతన్ కుమార్ గుప్తా తన 46వ జన్మదినం సందర్భంగా కుర్చీలు, విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు. తొలుత వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకుని, అనంతరం తాను చదువుకున్న శిశు మందిర్ విద్యాలయంలో వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా శిశుమందిర్ సిబ్బంది, వాసవీ, వనితా క్లబ్ సభ్యులు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వట్టం పుష్పవతి, వట్టం అనూష, వట్టం నిక్షయ, అంజయ్య ఆచారి, వెంకటేష్ ఆచారి, ప్రతాప్ రెడ్డి, బి.రవీందర్, మనసాని నాగరాజ్, వనితా క్లబ్ అధ్యక్షురాలు మనసాని సరళ, సెక్రటరీ లంకాల సుజాత, ప్రసన్న, శిశుమందిర్ ప్రధానోపాధ్యాయులు కుర్మయ్య, ఉపాధ్యాయులు, సిబ్బంది శ్రీనాథ్, శివన్న, సత్యం, పండు, రఘు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలి

### - కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుంపల్లి అశోక్



**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో సంక్షేమ హాస్టళ్ళు సమస్యలతో కొట్టుమిట్టాలాడుతున్నాయని ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుంపల్లి అశోక్ అన్నారు శనివారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని సి హాస్టల్ సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా సంవత్సరాల క్రితం కట్టిన భవనం కాబట్టి శిథిలావస్థకు చేరుకున్నదని కూలిపోయే పరిస్థితి ఏర్పడిందని అన్నారు బాత్రూంలో ఉన్న అపరిశుభ్రంగా ఉండడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని హాస్టల్ భవనాలకు కిటికీల తలుపులు లాంటివి లేకపోవడంతో దోమలతో విద్యార్థుల అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు మెనూ భోజనం అందించాలని నాణ్యమైన భోజనం అందించాలని కోరారు సంక్షేమ హాస్టల్లో అభివృద్ధికై ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. కెవిపిఎస్ జిల్లా నాయకులు సత్యనారాయణ రాజు హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు

## శ్రీశ్రీ అయ్యప్ప స్వామి ఏడవ వార్షికోత్సవ పూజలు



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీ లోని శ్రీకృష్ణ నగర్ లో వెలసిన శ్రీ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి ఏడవ వార్షికోత్సవ పూజలను నిర్వహించారు. ఆలయ పూజారి గురుస్వామి మాకం నరసింహులు ఆలయంలో స్వామివారికి అర్చన, అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో అయ్యప్ప స్వామి భక్తులు పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన ప్రసాదం కావించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు మ్యాడమ్ కృష్ణయ్య, మంగళ శివయ్య, కమలాకర్ గౌడ్, కేశవలు గౌడ్, పురుషోత్తం గౌడ్, రాకేష్ శెట్టి, జన్ను రాములు, తాటికొండ రమేష్, ఎం. రాజు, వెంకట్ రెడ్డి, తిరుమల దినేష్, సి. తిరుమలేష్, బావుండ్ల గోపి, గద్వాల శీను, ఆంజనేయులు, నామాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అడ్డగోలుతనంతో దౌర్జన్యాలు చేస్తే కచ్చితంగా కాలం గట్టిగా సమాధానం చెప్తుంది

- మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి
- జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి
- 11వ రోజుకు చేరిన జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షలు
- అర్ధనగ్న ప్రదర్శన చేసిన జర్నలిస్టులు
- దీక్షలకు మద్దతు ప్రకటించిన బీఆర్ఎస్ బిజెపి సిపిఎం ఎమ్మార్పీఎస్ తదితర ప్రజాసంఘాలు



కొల్లాపూర్, మేజర్‌న్యూస్: కొల్లాపూర్ పట్టణంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట నియోజకవర్గంలోని జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు శనివారం మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి దీక్ష శిబిరాన్ని సందర్శించి సంపూర్ణ మద్దతు ప్రకటించారు దీక్ష శిబిరంలో కూర్చున్న టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ జిల్లా అధ్యక్షులు రామచందర్ నియోజకవర్గ కన్వీనర్ జలకం మద్దిలేటి జిల్లా నాయకులు మల్లికార్జున సాగర్ సీనియర్ జర్నలిస్టులు కురుమయ్య సిపి నాయుడు రమణ గోవిందు మల్లయ్య సందు శ్రీనివాసులు కళ్లెపు భాను ప్రకాష్ స్వాములు శివ రాములు తరుణ్ సురేందర్ జర్నలిస్టులకు పూలదండలు వేసి సంఘీభావం ప్రకటించారు అనంతరం సీనియర్ జర్నలిస్ట్ కుర్మయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు రోడ్డుపైకి వచ్చారంటే చాలా బాధాకరమన్నారు. ఎప్పుడు ఊహించలే ఎవరు కూడా అనుకోలే పాత్రికేయులు వచ్చి రోడ్డుమీద ఇళ్లస్థలాల కోసం ధర్నా చేస్తారని నిరాహార దీక్ష కు కూర్చుంటారన్నారు. జర్నలిస్టులను ప్రభుత్వం పట్టించుకోకపోవడం అనేది చాలా బాధాకరమన్నారు. గతంలో కొల్లాపూర్ లో రెవెన్యూ డివిజన్ కావాలని ప్రజలు స్వచ్ఛందంగా షాపులు మూసుకుంటే ఆరోజు అధికారంలో ఉన్నటువంటి వ్యక్తులు షాపులను బలవంతంగా తెరిపించే ప్రయత్నం చేసి షాపు యజమానులను బెదిరించిన సంస్కృతి కలిగిన వారు. ఈ రోజు పాలకులుగా ఉన్నారనే విషయాన్ని గుర్తు చేశారు. జర్నలిస్టుల యొక్క స్థితిగతుల గురించి ఒక్కసారి ఆలోచనచేస్తే వారికి సమాజం పట్ల సమాజంలో జరుగుతున్నటువంటి అన్యాయాల పట్ల వెలికి తీసి ఈ ప్రాంతంలో ఉన్నటువంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తున్నారు. తాను గెలిచిన తర్వాత కొల్లాపూర్ చుట్టుపక్కల స్థలాలను ఐడెంటిఫై చేసి భవిష్యత్తులో ఎవరికైనా ఇబ్బంది ఉండకూడదని ఉద్దేశంతోనే 30 మంది జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఉద్దేశంతోనే ప్రభుత్వపరంగా కలెక్టర్ తో ప్రొసీడింగ్ తీసుకురావడం జరిగింది అని చెప్పి దాన్ని ఆ రోజు గుట్టలు ఉన్న భూమిని లెవెల్ చేయించే ప్రయత్నం చేయడం జరిగిందన్నారు. ఆల్మోస్ట్ అంతా రెడీ అయిపోయింది రెడీ అయిపోయి మీకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇప్పించ్చే సమయానికి ఎన్నికల కోడ్ రావడం కొన్ని చిన్న చిన్న టెక్నికల్ కారణాలవల్ల ఆలస్యమైందన్నారు. జిల్లా కలెక్టర్ నుంచి జర్నలిస్టులకు ప్రొసీడింగ్స్ కూడా ఇప్పించడం జరిగిందనే విషయాన్ని కూడా ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇప్పుడు 11 రోజులు అయింది నేను కూడా మొదట అనుకున్న దీక్ష శిబిరానికి వెళ్తామని అనుకున్నాను కానీ తాను దీక్ష శిబిరానికి వస్తే ఏమైనా జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందేమో అన్న భావనతో రాలేదన్నారు. ఈరోజు ఉన్నటువంటి కొంతమంది విలేకరుల వాళ్ళ స్థితిగతుల్లో ఇబ్బంది ఉన్న చాలామంది ఉత్సాహంగా మన సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ప్రజల దృష్టికి తీసుకురావాలన్న ఉద్దేశంతో ప్రయత్నిస్తుంటే ప్రస్తుత పాలకులు బెదిరిస్తున్నారన్నారు. ఉన్న కొద్ది సమయాన్ని ఉపయోగించుకొని ఈ ప్రాంత అభివృద్ధిపై దృష్టి పెట్టి ప్రభుత్వం నుంచి ప్రతిపాదన చేసి నేషనల్ హైవే తీసుకొని రావడం జరిగింది అన్నారు. ఇప్పుడు అధికారంలో ఉన్నవారు కనీసం బ్రిడ్జిస్టార్ట్ చెయ్య లేక పోతున్నారన్నారు. అభివృద్ధి చేయకుండా అక్రమ కేసులు పెట్టి బెదిరిస్తే ఎవరు భయపడరనే విషయాన్ని కూడా ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేసులు పెట్టి ప్రజలను కార్యకర్తలను ఇబ్బందికి గురి చేస్తే ఖచ్చితంగా తిరుగుబాటు చేసి మీకు ప్రజలు బుద్ధి చెప్తారని హెచ్చరించారు. సమాజంలో జరుగుతున్నటువంటి అన్యాలను మీరు భయపడకుండా ఇంకా గట్టిగా వార్తలు రావాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఔట్సోర్సింగ్ కింద ఉన్న శ్రీశైలం నిర్వాసితులను రెగ్యులర్ చేయించినట్లు తెలిపారు. ఇక్కడ అహంకారానికి పరాకాష్ట చేరిందని అహంకారంతో అడ్డగోలుతనంతో దౌర్జన్యాలు చేస్తే కచ్చితంగా కాలం గట్టిగా సమాధానం చెపుతుందని ఆయన పేర్కొన్నారు. ఇక్కడ దీక్షలు చేస్తున్న జర్నలిస్టులు ఎవరు కూడా భూస్వాములు కాదు ఎవరు కూడా ధనికులు కారు 90% మంది మధ్యతరగతి వ్యక్తులే వాళ్లకి మనమందరం కూడా ఖచ్చితంగా వారి న్యాయమైన డిమాండ్ పరిష్కారం కోసం అండగా ఉండాలన్నారు. అనంతరం దీక్షా శిబిరం నుంచి బాబు జగ్జీవన్ రావు విగ్రహం వరకు జర్నలిస్టులు నినాదాలు చేస్తూ అర్ధనగ్న ప్రదర్శన చేశారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ జడ్పిటిసి జంబులయ్య మండల అధ్యక్షులు రామచందర్ యాదవ్ పెంట్లవెల్లి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతుల వెంకటేశ్వర్లు బీఆర్ఎస్ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట శ్రీనివాసులు చిన్నంబావి బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఈదన్న యాదవ్ మాజీ మండల అధ్యక్షులు సాయి కృష్ణ గౌడ్ లు మాట్లాడారు. అలాగే దీక్ష శిబిరానికి బిజెపి మండల అధ్యక్షులు కేతూరి నారాయణ, బజరంగదళ్ నాగర్ కర్నూల్ జిల్లా సంయోజిక్ పురేందర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు అగ్ర స్వామి మండల ఇన్చార్జి రాములు సిపిఎం మండల కార్యదర్శి శివవర్మ కెవిపిఎస్ నాయకులు రాము ఏబీవీపీ నాయకులు భరత్ యాదవ్ తదితరులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి

- పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్‌ని వెంటనే విడుదల చేయాలి
- ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు అశోక్



**బాలానగర్ మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవా లని లేనిచో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని భారత విద్యార్థి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం బాలానగర్ మండల కేంద్రంలో తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డికీ వినతిపత్రం అందించిన మండల అధ్యక్షులు అశోక్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులు, ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు, తీవ్ర ఇబ్బందులు ఏదుర్కోంటున్నారనీ వడ్డీలు తెచ్చి విద్యాసంస్థలను నడపలేమని పరీక్షలు బాయ్ కాట్ చేశారు. ఇంకోపక్క విద్యార్థుల నుండి పెండింగ్ ఫీజులను బలవంతపు వసూళ్లు చేస్తున్నారునీ అయినా ప్రభుత్వం స్పందించడం లేదు. కాంగ్రెస్ గత పాలకుల నిర్లక్ష్యంను విమర్శించి అధికారంలోకి వస్తే ఫీజు రీయంబర్స్ మెంట్స్ పథకం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుని వచ్చిందని ఈ పథకాన్ని మరింత పటిష్టమైన పథకంగా రూపొందించి బకాయిలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బకాయిలు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని ప్రస్తుతం రాష్ట్రంలో 13లక్షల మంది బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు పై చదువులకు వెళ్ళాలంటే సర్టిఫికేట్స్ కోసం కాలేజీలు చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ కోన్ని కళాశాలలు కూడా ముక్కు పిండి మరి వసూళ్లు చేస్తున్నాయని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజు బకాయిలు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందని జూలై 5 నుండి 7 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తున్నామని జూలై 5న మండల, పట్టణ, నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు, ధర్నాలు, జూలై 6న ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు, జూలై 7న రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టరు కార్యాలయాల ముందు ధర్నాలకు ఎస్ఎఫ్ఐ పిలుపునివ్వడం జరిగింది ఈ ఆందోళన కార్యక్రమాలకు ప్రభుత్వం స్పందించి ఫీజులను వెంటనే విడుదల చేయాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు హమీద్, చరణ్, సంతోష్ మరియు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం
6 జులై 2025

## పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి

### - 9న సార్వత్రిక సమ్మె నోటీసులు. మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పవన్ కుమార్ రెడ్డికి అందజేత



**రేవల్లి మేజర్‌న్యూస్:** తెలంగాణ వైద్య విధానపరిషత్‌పరిధిలోని రేవల్లి సామాజిక ఆరోగ్య కేంద్రంలొ పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఐదు నెలల పెండింగ్ వేత నాలు తక్షణమే చెల్లించా లని డిమాండ్ చేస్తూ శనివారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నేతృత్వంలో ఆసుపత్రి కార్మికులు నిరసన వ్యక్తం చేసి, ఈనెల 9న జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నోటీసును ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పవన్ కుమార్ రెడ్డికి అందజేశారు ఈసందర్భంగా ఆసుపత్రి కార్మికులు ఐదు నెలలుగా వేతనాలు చెల్లించకుండా ఏజెన్సీ నిర్వాహకులు వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నెలల తరబడి వేతనాలు ఇవ్వకపోతే బతుకులు గడిచేది ఎలా అని అన్నారు. జీతాలు చెల్లించాలని ఎన్నిసార్లు వెంకటయ్య ఏజెన్సీ కాంట్రాక్టర్ ని అడుగుతున్న ప్రభుత్వము నుండి జనవరి నుండి వేతన బడ్జెట్ ఇవ్వలేదని అందుకే మేము చెల్లించడం లేదని సమాధానం చెబుతున్నారని అన్నారు. మానవత దృక్పథంతో ప్రభుత్వం జిల్లా కలెక్టర్ స్పందించి పెండింగ్ వేతనాలు వెంటనే అందించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల నిరసిస్తూ ఈ నెల 9న జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో తము కూడా పాల్గొంటున్నామని తెలిపారు. కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చారని దీనితో కార్మికులకు తీవ్రమైన ఆర్థిక శ్రమ దోపిడికి గురవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి కార్మికులు సిద్దు ఆశాభీ,ఇందిరా, వెంకటమ్మ, జహీరభి, లక్ష్మమ్మ, లక్ష్మీదేవమ్మ నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రీ బస్‌పాస్ సౌకర్యం 35 కిమీ వరకు ఇవ్వాలి

### - సామాజిక కార్యకర్త హెచ్.నర్సింహా



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 12 సంవత్సరాల లోపు పిల్లాలకు 35 కిమీ వరకు ఫ్రీ బస్ సౌకర్యం కల్పించాలని సామాజిక కార్యకర్త హెచ్.నర్సింహా తెలంగాణ ప్రభుత్వనికి ,రాష్ట్ర రవాణా శాఖ మంత్రికి, సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు. మనీ పాస్ 35 కిమీ ఇచ్చి, ఫ్రీ బస్ పాస్ 20 కిలోమీటర్ల వరకు మాత్రమే ఇవ్వడం అన్యాయం మన్నారు ఐదు స్టాఫ్ లు లేదా 20 కిమీ వరకు ఫ్రీ బస్ పాస్ ఇవ్వడం వలన అంతకంటే ఎక్కువ దూరం ఉన్న ఊర్ల విద్యార్థులు టికెట్ తీసుకొని ప్రయాణం చేయవలసి వస్తుందన్నారు ఇలాంటి రూల్ పెట్టడం వలన గ్రామీణ విద్యార్థులు పట్టణాలకు వెళ్లి చదువుకోవాలంటే బస్ ఛార్జీలు చెల్లించవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా కు చెందిన శాసన సభ్యులు ముఖ్యమంత్రి మరొకరు మంత్రి గా ఉన్నారు కావున విద్యార్థుల ఫ్రీ బస్ పాస్ సమస్య పరిష్కారం చేసి రాష్ట్రంలో ఉన్న 12 సంవత్సరాల లోపు విద్యార్థులు పట్టణాలకు వెళ్లి చదువుకునే అవకాశం కల్పించాలని కోరారు.అదేవిధంగా విద్యార్థి సంఘాల నాయకులు,అన్ని రాజకీయ పార్టీల నాయకులు కూడా ఈ సమస్య పై దృష్టి పెట్టి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.రాష్ట్రంలో ఉన్న ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఈ విషయాన్ని అసెంబ్లీలో మాట్లాడి రాష్ట్రంలో ఉన్న విద్యార్థులకు పట్టణాలలో చదువుకునేందుకు కృషి చేయాలని తెలిపారు.

## సీజన్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలి

### - పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు శారద



**మక్తల్ మేజర్‌న్యూస్:** సీజన్ వ్యాధులు ప్రబలకుండా తగుజా గ్రత్తలు చేపట్టాలని పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు శారద కోరారు. శనివారం మండల కేంద్రంలోని పి ఓ డబ్ల్యు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మక్తల్ మండల అభివృద్ధి అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా శారద మాట్లాడుతూ వర్షాకాలంలో సీజన్ వ్యాధుల నేపథ్యంలో వచ్చే ఆగస్టు, సెప్టెంబర్ నెలలో వర్షాల కారణంగా సీజన్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగానే చర్యలు చేపట్టాలని కోరారు. గ్రామాల్లో పారుశుద్ధ్యం శుభ్రంగా ఉంచాలని, క్లోరినేషన్ చేయాలని అన్నారు. మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, వైరల్ ఫీవర్, చికెన్ గున్యాలతో పాటు అంటూ వ్యాధులు కూడా వస్తుంటాయి. వీటిని నివారించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు జిల్లా కోశాధికారి మహాదేవి, మండల కమిటీ సభ్యులు విజయలక్ష్మి, పి వై ఎల్ జిల్లా నాయకులు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సిపిఎం సంపూర్ణ మద్దతు

### - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధ%శీ% పర్వతాలు



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధ%శీ% పర్వతాలు తెలిపారు. కల్వకుర్తి పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు అధ్యక్షతన పార్టీ విస్తృత సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా వర్ధ%శీ% పర్వతాలు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వ విధానాలను తిరస్కరిస్తూ ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్స్ అన్ని ఏకమై జులై 9న సార్వత్రిక సమ్మె నిర్వహించబోతున్నా యన్నారు, గత మే 20వ తేదీన నిర్వహించాల్సినటువంటి సమ్మె భారత్ పాకిస్తాన్ రెండుపొరుగు దేశాల మధ్య వైమానిక దాడుల్లో ఉద్రిక్తతలు పెరగడంతో జులై 9కి వాయిదా వేశాయన్నారు, బిజెపి ప్రభుత్వం 2019 -20 లో లేబర్ కోడులను పార్లమెంటులో ఆమోదింప చేసుకున్నదని కానీ కార్మిక వర్గం నుండి బలమైన ప్రతిఘటన ఎదురైన కారణంగా కోడ్ అమలు చేయలేదన్నారు. కేంద్ర బీజేపీ తీసుకొచ్చిన కోడ్స్ అమలయితే సామాజిక భద్రత, ఉమ్మడి బేరసారాల హక్కు, సంఘం పెట్టుకునే హక్కులు కఠిన తరంగా మారుతాయి అని గతంలో ఉన్న సంక్షేమ పథకాలు తగ్గించి ఇచ్చే ఆర్థిక సహాయం కూడా తగ్గిస్తారని అన్నారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక బడా వ్యాపార సంస్థల అనుకూల విధానాలతో పాలన సాగిస్తోందన్నారు, 2025 కేంద్ర బడ్జెట్ లో కూడా విద్యా వైద్యం ఉపాధి హామీ లాంటి సంఘం సామాజిక సంక్షేమలకు నిధులు తగ్గించిందని అన్నారు. నిత్యవసర వస్తువులపై అధిక పనులు విధిస్తూ పేదలపై పెను బారాలు మోపిందన్నారు, సార్వత్రిక సమ్మెలో సిఐటియు అనుబంధ సంఘాలు అయినటువంటి అంగన్వాడీ, ఆశ, మిడ్ డే మీల్స్, విఓఏ లాంటి స్కీమ్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ మరియు కాంట్రాక్టు సంఘటిత అసంఘటిత రంగ కార్మికులు మున్సిపల్ గ్రామపంచాయతీ కార్మికులు భవన నిర్మాణం రోడ్డు ట్రాన్స్పోర్ట్ హమాలీ కార్మికులు ఆసమ్మెలో పాల్గొనబోతున్నారన్నారు, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఏపీ. మల్లయ్య, పార్టీ నాయకులు జి.గున్నమ్మ, పరమేష్ ,బక్కయ్య హుస్సేన్, రేనయ్య, మల్లారెడ్డి, చెన్నయ్య మరియు భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు రామరాజు, బి. శ్రీనివాసులు ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ జగన్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మధు, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

# ఇండ్ల నిర్మాణాలు పూర్తిచేసే లబ్ధిదారులకు వెంటనే బిల్లులు చెల్లిస్తాం

### - ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి రెండవ విడత లబ్ధిదారులు వేగంగా నిర్మాణాలను పూర్తి చేయాలి
### - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి రెండవ దశలో పథకానికి ఎంపికై మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు వేగంగా గ్రౌండింగ్ ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు శనివారం కలెక్టర్ తన ఛాంబర్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతికి సంబంధించి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల యాదయ్య తో కలిసి హౌసింగ్ అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంళ్లకు సంబంధించి రెండవ దశలో పథకానికి ఎంపికై మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు వేగంగా గ్రౌండింగ్ ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో స్పష్టమైన ప్రగతి కనిపించేలా అధికారులు క్షేత్రస్థాయిలో కృషి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇంటిని ఎంత త్వరగా పూర్తి చేస్తే అంతే త్వరగా బిల్లులు రావడం జరుగుతుందని లబ్ధిదారులకు తెలియజేయాలన్నారు. లక్ష్యానికి అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఒక్కో మండలం వారీగా కేటాయించిన లక్ష్యం, లబ్ధిదారుల నిర్ధారణ, మంజూరీలు తెలిపిన వాటిలో ఎన్ని ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం అయ్యాయి, అవి ఏ దశలో ఉన్నాయి, క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ అధికారులను ఆరా తీశారు. లబ్ధిదారులకు గృహ నిర్మాణం కొరకు మన ఇసుక వాహనం ద్వారా ఉచితంగా ఇసుక పొందడానికి అవగాహన కల్పించాలన్నారు. మన ఇసుక వాహనం ద్వారా ఇసుక అందించే విషయంపై సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని మైనింగ్ శాఖ సూచించారు. సమావేశంలో హౌసింగ్ అధికారులు విఠోబా, ఏఈలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 6న శ్రీ కురుమూర్తి క్షేత్రంలో లక్ష పుష్పార్చన



**చిన్నచింతకుంట. మేజర్‌న్యూస్.** పల్లె ప్రజల ఆరాధ్య దైవంగా కొలవబడుతూ పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి పుణ్యక్షేత్రంలో ఆదివారం శయనేకాదశి (తొలి ఏకాదశి) పురస్కరించుకొని శ్రీ కురుమూర్తి స్వామికి శత సహస్ర పుష్పార్చన (లక్ష పుష్పార్చన) పూజా కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు.స్వామివారి ప్రధానాలయ ప్రాంగణంలో శ్రీదేవి, భూదేవి సమీతుడైన శ్రీనివాసుడి ఉత్సవ విగ్రహాలకు పట్టు వస్త్రాలను ధరింపజేసి అందమైన వివిధ రకాల పూలతో అలంకరించి మండపంలో ఉంచుతారు.ఈ వేడుకలో పాల్గొనేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి దంపతులు తరలి వస్తారు.ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణలతో స్వామి అమ్మవార్లకు లక్ష పుష్పార్చన పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు.శ్రీదేవి, భూదేవి సమ్మెతుడైన స్వామివారిని కన్నులారా తిలకించేందుకు ఉమ్మడి జిల్లా నుంచి భక్తులు భారీగా తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

ఆలయంలో పూజా కార్యక్రమాలు.. తొలి ఏకాదశి పర్వదినాన శ్రీ కురుమూర్తి స్వామి ఆలయంలో ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ, 6:30 ని.లకు శ్రీ స్వామి అమ్మవార్లకు పంచామృత అభిషేకం, 9 గంటలకు విశ్వక్ సేవ పూజ, పుణ్య వాచకం.10 గంటలకు శ్రీ కురుమూర్తి స్వామి వారికి లక్ష పుష్పార్జన జరుగును .సాయం త్రం7 గంటలకు అమ్మవారికి కుంకు మార్చన, 8 గంటలకు ప్రదోషకాలం పూజ, 9 గంటలకు తీర్థప్రసాద వితరణ, 10 గంటలకు అఖండ బ, జనలం కొనసాగుతాయి. సోమవారం ఉదయం 7 గంటలకు శ్రీ స్వామివారికి సహస్రనామార్చన, 9 గంటలకు మహా నివేదన, 9:30 ని.లకు తీర్థ ప్రసాద వితరణ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు.శ్రీ స్వామివారికి జరుగు లక్ష పుష్పార్చన పూజా కార్యక్రమంలో పాల్గొనదలిచిన భక్తులు దేవస్థాన కార్యాలయంలో రూ.151 చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని దేవస్థానం ఈవో మదనేశ్వర్ రెడ్డి, దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డిలు తెలిపారు.

## ఐఐఐటీకి యన్మన్ గండ్ల విద్యార్థులు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని యన్మన్ గండ్ల ప్రభుత్వ పాఠశాలకు చెందిన సిద్దు,చందన పదవ తరగతిలో సాధించిన మార్కుల ఆధారంగా మహబూబ్ నగర్,ఐఐఐటీలో సీట్లు సాధించారు.(ఇద్దరు విద్యార్థులు యన్మన్ గండ్ల ప్రభుత్వ వసతి గృహముకు చెందిన వారు కావడం విశేషం)ఈ సందర్భంగా విద్యార్థులకు,సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్,మండల స్పెషల్ ఆఫీసర్ సునీత,తహసిల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో జయరాం నాయక్, వార్డెన్లు ప్రవీణ్ కుమార్ రెడ్డి,బందెమ్మ పలువురు ప్రముఖులు విద్యార్థులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## అడిషనల్ కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన గద్వాల వాల్మీకి సంఘం అధ్యక్షుడు చిన్నపాడు ఆంజనేయులు



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్‌గా పనిచేస్తూ జిల్లా అడిషనల్ కలెక్టర్‌గా వి.లక్ష్మీనారాయణకి ప్రమోషన్ వచ్చిన సందర్భంగా గద్వాల వాల్మీకి సంఘం అధ్యక్షుడు చిన్నపాడు ఆంజనేయులు వారిని మర్యాదపూర్వకంగా కలిసి,శాలువతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా,కేజీబీవీ పాఠశాలలో దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి సీట్ వచ్చే విధంగా చూడాలని,రేషన్ కార్డు కోసం నూతనంగా అప్లేయ్ చేసుకున్న వారికి సత్వరం పూర్తిచేయాలని చేయాలని కోరారు. నియోజకవర్గంలోని తదితర సమస్యలను అడిషనల్ కలెక్టర్‌కు గద్వాల వాల్మీకి సంఘం అధ్యక్షుడు చిన్నపాడు ఆంజనేయులు వివరించి, ఆ సమస్యలను త్వరలో పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగర్ దొడ్డి రాధాకృష్ణ, రమేష్, జన్మం నర్సింలు ఎల్కూర్ తిమ్మప్ప, స్వామి,మరియు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** ఉప్పునుంతల మండలంలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన గుడి సత్యం (36 ) ఏప్రిల్ 29 న రాత్రి సమయంలో బైక్ పై కల్వకుర్తి వెళ్తున్న తరుణంలో పోల్కంపల్లి కొండారెడ్డిపల్లి రోడ్డుపై ఆరబోసిన వడ్ల కుప్ప రాత్రి కనబడక జరిగిన బైకు ప్రమాదంలో సత్యం తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన స్థానికులు వెంటనే అంబులెన్స్ సహాయంతో కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడినుండి మెరుగైన వైద్యం కోసం హైద్రాబాద్ లోని చింతకుంట్ల నాసా ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు ఒక నెల 15 రోజులు అక్కడ ట్రీట్మెంట్ అందించారు అనంతరం పరిస్థితి విషమించడంతో జూన్ 15 న ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు అక్కడ 12రోజులు మృత్యువుతో పోరాడి జూన్ 27న చనిపోయినట్లు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు. పేదింటి వారైనా స్థోమతకు మించి 25 లక్షలు ఖర్చు చేసినా ప్రాణం దక్కలేదని కన్నీరు మున్నీరుగా విలపించారు. శనివారం దశదిన కర్మ కావడంతో భార్య అరుణకు గ్రామస్థులు 10 వేలు ఆర్థిక సహాయం చేసినట్లు తెలిపారు.మృతునికి ముగ్గురు చిన్నపిల్లలు ఉండటంతో ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ వర్కింగ్ మండల ప్రెసిడెంట్ బోడ శేఖర్ యాదవ్, ప్రశాంత్ రెడ్డి,రేనయ్య యాదవ్, మల్లయ్య యాదవ్ కోరారు.

## పెండింగ్‌లో ఉన్న 8000 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు విడుదల చేయాలి

### - ఎస్ఎఫ్ఐ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎండి.సయ్యద్




**అచ్చంపేట మేజర్మ్యాస్:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ అచ్చంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న 8000 కోట్ల రూపాయల స్కాలర్షిప్లు విడుదల చేయాలని అచ్చంపేట పట్టణంలో శనివారం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్ఎఫ్ఐ నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎండి సయ్యద్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పేద విద్యార్థులకు స్కాలర్షిప్లు ఫీజు రియంబర్స్మెంట్ లేక ఇబ్బందులు గురి అయ్యిన సందర్భాల్లో కనిపించడం జరిగిందని,. మరియు కొత్త ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా విద్యార్థులకు ఇబ్బందులు పడతా ఉన్నారని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు విడుదల చేయాలి మరియు స్కాలర్షిప్ లకు సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్లు మంజూరు చేయాలని, లేనియెడల భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తాం ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పేద విద్యార్థులకు న్యాయం జరిగేలా చేయాలి లేని పక్షాన విద్యార్థులతో కలిసి పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ కమిటీ సభ్యులు విజయ్, చరణ్, సమీర్, సాయి, ప్రవీణ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు స్వయం కృషితో ఎదగాలి - కమిషనర్ మహమ్మద్ షేక్



**కల్వకుర్తి మేజర్న్యూస్:** మహిళలు స్వయం కృషితో ఎదగాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ తెలిపారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట వంద రోజుల ప్రణాళికలో భాగంగా మహిళా సంఘాల ఆధ్వర్యంలో స్ట్రీట్ ఫుడ్ ఫిస్టవల్ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈకార్యక్రమానికి కమిషనర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, మహిళలు అల్లికలతో చేసిన బ్యాగులను, తిను బండారాలను పరిశీలించారు, అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ప్రతి మహిళ తన కాళ్ళపై తాను నిలబడే విధంగా కొత్త కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలని ఆయన సూచించారు, మహిళలు స్వయంకృషితో ఎదుగుతూ తోటి మహిళలకు ఉపాధి కల్పించాలని కమిషనర్ సూచించారు, పేదరిక నిర్మూలనకు స్వయం ఉపాధి ఎంతో తోడ్పడుతుందన్నారు, మహిళలు స్వయంకృషితో ఎదిగి అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని కమిషనర్ పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ షబ్బీర్ అహ్మద్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివ, మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘాలు, తదితరులు ఉన్నారు.

## సీనియర్ సిటిజన్ ఫోరం శక్తిగా నిలిచింది - నగరపాలక కమీషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి




**పాలమూరు మేజర్ న్యూస్ :** పట్టణంలో సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు చేస్తున్న సామాజిక సేవలతో ఫోరం ఒక శక్తిగా నిలిచిందని నగరపాలక సంస్థ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి కొనియాడారు. డాక్టర్స్ డే సందర్భాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక తెలంగాణ చౌరస్తాలోని రెడ్ క్రాస్ సొసైటీ సమావేశ మందిరంలో నిర్వహించిన సీనియర్ సిటిజన్ ఫోరం సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. వృద్ధుల సమస్యల పరిష్కారంలో బాసటగా నిలిచి, వారికి మనో ధైర్యాన్ని నింపుతున్నారని, పట్టణాభివృద్ధి లో ఫోరం భాగస్వామ్యమై ప్రత్యేక గుర్తింపు పొంది, ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారని ఆయన కొనియాడారు. అనంతరం యురాలజిస్టు డాక్టర్ రాజేష్, గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రతిభ, కమీషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి లను శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఫోరం అధ్యక్షుడు జగపతిరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు ఎ.రాజసింహుడు, ప్రధాన కార్యదర్శి నస్కంటి నాగభూషణం, సంయుక్త కార్యదర్శి ఎల్.గంగాధర్, కార్యవర్గ సభ్యులు జి.నాగభూషణం, దన్నాడ రాములు, కోటేశ్వర్ రెడ్డి, సుభాష్ రెడ్డి, జయరాం, చంద్రమౌళి, భీమమ్మ, లలితమ్మ పాల్గొన్నారు.

## పీర్లను దర్శించుకున్న కోస్గి బిఆర్‌యస్ నాయకులు



**కోస్గి మేజర్న్యూస్ (రూరల్) :** సయ్యద్ పహాడ్ దర్గా దగ్గర ఉన్న అక్బర్ అలీ మూర్తుజ పీర్లను దర్శించుకున్న బిఆర్‌యస్ పార్టీ నాయకులు %ు%వెంకట్ నర్సింలు. అనంతరం ఆయన కులమతాలకు అతీతంగా పిర్ల పండుగ జరుపుకుంటారని మొహరం పండుగ సందర్భంగా అందరూ సుఖసంతోషాలతో ఆయురాగ్యోలతో చల్లగుండాలని పీర్లను మొక్కుకున్నానని రోడ్డు విస్తరణలో సయ్యద్ పహాడ్ దర్గా నుండి రామాలయం వరకు ఇళ్ళు కోల్పోయిన వారికి తొందరగా నష్టపరిహారం, మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లు, షాదీ ముబారక్ కింద తులం బంగారం, మహిళలకు 2500 ఇచ్చేటట్లు అధికార పార్టీకి జ్ఞానోదయం కలిగేలా మొక్కుకున్నాని అన్నారు వారి వెంబడి కోనేరు సాయప్ప షేక్ అమీర్ వెంకట్ రాములు రమేష్ చెన్నప్ప హుస్సేన్ సలీం తదితరులు పాల్గొన్నారు

## నేడు పండుగ సాయన్న జయంతి

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** ప్రజావీరుడు,తెలంగాణ రాబిన్ హుడ్,స్వేచ్ఛ, స్వాతంత్ర, సమానత్వం కోసం,రాజీలేని పోరాటం చేసిన పోరాట యోధుడు, పండుగ సాయన్న జయంతిని నేడు(ఆదివారం) ఉదయం 10గంటలకు మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహిస్తామని, ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని అన్ని గ్రామాల నాయకులు హాజరు కావలసిందిగా, మాడెమోని నరసింహులు, హరలింగంలు కోరారు.

## జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె



**పాలమూరు మేజర్ న్యూస్** : కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకు వస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ జూలై 9న జరిగే సమ్మెలో కార్మికులంతా పాల్గొనాలని సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.కురుమూర్తి కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని బాదం సరోజినీ ఆడిటోరియంలో జరిగిన మున్సిపల్ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పెట్టుబడుదారుల ప్రయోజనాల కోసమే కార్మిక వర్గాన్ని బలిచ్చేందుకు నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చారని, రెగ్యులర్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత ముప్పు తెచ్చిందన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి చంద్రకాంత్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర నరసింహులు, టౌన్ కన్వీనర్జీ రాజ్ కుమార్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గాలన్న, సిఐటియు నాయకులు కమర్ అలీ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు యాదమ్మ, బాలరాజు, రమేష్, శంకర్, వెంకటేశు పాల్గొన్నారు.

## సైనికుడికి సన్మానం



**గుండుమాల్ మేజర్న్యూస్:** ఇరవై రెండు సంవత్సరాలు దేశ సేవచేసి పదవీ విరమణ పొందిన గుండుమాల్ ముద్దుబిడ్డ ఆర్మీవెం కట్ రాములుని నాయకు లు గ్రామస్తులు గ్రామపంచాయతీ కార్యాలయం లో సన్మానించారు మన దేశప్రజలంతా ధైర్యంగా స్వేచ్ఛగా జీవిస్తున్నారంటే సైన్యం చేస్తున్న కృషి తమ ప్రాణాలను లెక్కచేయకుండా దేశాన్ని కాపాడుతున్నారు మంచుకొం డల్లో ఎడారుల్లో నిద్రాహారాలు మానుకొని దేశసేవ చేసి పదవీ విరమణ పొంది తిరిగి వచ్చిన మన ఉరి సైనికుడు వెంకటములు అని కొనియాడారు మట్టిలోపనిచేసే వాళ్ల రుణం దేశం కోసం పోరాడేవాళ్ళ రుణం వెలకట్టలేనిది అని అన్నారు గుండుమాల్ గ్రామం నుండి యువకులు సైన్యంలోయువకులు ఉన్నారని అన్నారు. అనంతరం ఆర్మీ వెంకట్ రాములు గారి తల్లిదండ్రులు సినప్ప అంజిలమ్మను సన్మానించారు ఈ కార్యక్రమంలో గుండుమాల్ మండల తహశీల్దార్ భాస్కర్ స్వామి కాంగ్రెస్ మధుకర్ రావు సుధాకర్ రెడ్డి గోపాల్ రెడ్డి బద్రి రవి వెంకట్ రెడ్డి జహీర్ కృష్ణ ముదిరాజ్ వెంకటయ్య కృష్ణ రెడ్డి ఆర్మీ వెంకటేష్ ఆర్మీ రాఘవేంద్ర పిట్టల రాములు ఎజాజ్ నర్సింహారెడ్డి గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు

## వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి -ఏఎస్సై ఆంజనేయులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్న్యూస్:** వాహన దారులు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని అలాగే ప్రజలు సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏ ఎస్సై ఆంజనేయులు తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం మధ్యాహ్నం నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నారా యణపేట పోలీసులు ముమ్మ రంగా వాహనాల తనిఖీలు నిర్వహించి వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఏ ఎస్సై ఆంజనేయులు మాట్లా డుతూ ప్రజల ప్రాణ రక్షనే మాకు ముఖ్య లక్ష్యం అని రోడ్డు ప్రమాదాలు నివారించేం దుకు ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలను గౌరవిస్తూ పాటించాల్సిన అవసరం ఉందని వాహన దారులు, ప్రజలు రోడ్డు భద్రత నియమాలు తప్పకుండా పాటించాలని సూచించారు. యువకులు డ్రగ్స్, గంజాయి, మద్యం వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటి అలవాటు వల్ల అవి వ్యసనంగా మారే అవకాశం ఉంటుందని, కావున వాటిని ఆదిలోనే తుంచి వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాహనదా రులు నారాయణపేట పోలీ సులు సంతోష్, సురేష్, సుధాకర్, తది తరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను కలిసిన మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి



**వెల్దండ మేజర్‌న్యూస్:** లండన్ పర్యటన ముగించుకొని తెలంగాణ భవన్‌కు వచ్చిన మాజీ మంత్రివర్యులు, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శనివారం వెల్దండ జెడ్పీటీసీ ధ్యాప విజేత రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, భవిష్యత్ కార్యాచరణ పై మాట్లాడినట్లు ఆమె పేర్కొన్నారు

## సిపిఐ జిల్లా 3వ మహాసభలను విజయవంతం చేయండి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాగర్ కర్నూల్ జిల్లా మూడవ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్.ఎండి ఫయాజ్, వెంకటయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్ము భరత్, సిపిఐ కల్వకుర్తి నియోజకవర్గ ఇంచార్జి కార్యదర్శి పులిజాల పరశురాములు సిపిఐ జిల్లా నాయకులు డాక్టర్ సిహెచ్ శ్రీనివాసులు ఏసారపు అశోక్ గౌడ్ దార దాసు పిలుపునిచ్చారు. శనివారం మధ్యాహ్నం కల్వకుర్తి పట్టణం లోని సిపిఐ కార్యాలయం లో మహాసభల కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు ఒకటో తేదీన కల్వకుర్తి పట్టణంలో భారీ ప్రదర్శన, బహిరంగ సభను నిర్వహిస్తున్నామని ఈ బహిరంగ సభ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ శాసన సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ నరసింహ హాజరవుతారని తెలిపారు.

## మైనర్ బాల బాలికలు మోటార్ వెహికల్స్ నడపడం చట్టరీత్యా నేరం: ఎం రఘు




**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లా కేంద్రంలో మాస్టర్ మైండ్ విద్యాలయంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. మోటార్ వెహికల్ యాక్సిడెంట్ చట్టం ప్రకారం 18 సంవత్సరాల లోపు బాల బాలికలు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్/న్యాయవాది ఎం రఘు అన్నారు ఈ చట్ట ప్రకారం ఎవరైనా వాహనాలు నడిపితే 25 వేల రూపాయల జరిమానా మూడు సంవత్సరాల జైలు శిక్ష తల్లిదండ్రులకు విధించబడుతుంది అని తెలియజేశారు. బాల్యవివాహాల చట్టం, సైబర్ క్రైమ్స్ గురించి తెలియజేశారు ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించవచ్చుఅని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌతమ్ కుమార్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు




**కృష్ణ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లాలో శుక్రవారం నిర్వహించిన ఫోరెన్సిక్ సైంటిఫిక్ ఇన్వెస్టిగేషన్ గద్వాల్ జోగులాంబ జోన్ 7 రాత పరీక్షలో మండలానికి చెందిన ఎస్సై ఎస్.ఎం.నవీద్ ఉత్తమ ప్రతిభ సాధించి, ఆనంతరం డీఐజీ ఎల్ఎస్ చౌహాన్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్నారు. ఈ సందర్భంగా శనివారం మండలంలోని ఎస్సై కార్యాలయంలో మండల కాంగ్రెస్ నాయకులు ఎస్సై ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్రస్థాయిలో జరిగే పరీక్షలో రాణించి సత్తా చాటాలన్ని వారు ఆకాంక్షించారు. యూత్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్,సోమ సంతోష్,సంతోష్ పాటిల్, కృష్ణ,సుదర్శన్,బాబు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలి

### - స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేయాలని, మాదకద్ర వ్యాల వల్ల కలిగే అనర్థాలపై జిల్లాలోని మూడు నియోజకవర్గాలలో ప్రతివారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్‌లో మాదకద్రవ్యాల నిషేధం(యాంటీ నార్కోటిక్)పై ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడారు జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. జిల్లాలోని అన్ని జూనియర్, డిగ్రీ కళాశాలలో యా%శీ%టీ డ్రగ్ కమిటీల ద్వారా మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఉన్నత పాఠశాలలోనూ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. డి.ఎస్.పి నల్లపు లింగయ్య మాట్లాడుతూ.. జిల్లాలోని జూనియర్, డిగ్రీ కళాశాలలో యా%శీ%టీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇటీవలే నషా ముక్త్ భారత్ లో భాగంగా చేపట్టిన అవగాహన కార్యక్రమాల గురించి అదనపు కలెక్టర్ కు తెలిపారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిషేధం పై విద్యార్థులకు అవగాహన సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. గతంతో పోలిస్తే డ్రగ్స్ కేసులు చాలా తక్కువ అయ్యాయని ఆయన తెలిపారు. టాస్క్ ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్ పోలీసులు డ్రగ్స్ పై క్షేత్రస్థాయిలో నిఘా పెట్టడం జరిగిందని డిఎస్పీ వివరించారు. కేవలం పోలీసు శాఖ మాత్రమే కాకుండా ఆబ్కారీ శాఖ, విద్యాశాఖ, ఆర్టీవో, ఆర్టీసీ, అటవీ శాఖ అధికారులు కూడా మాదకద్రవ్యాల నిషేధంపై కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు. అలాగే జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా ఇంటర్ ఎడ్యుకేషన్ అధికారి నేతత్వంలోనూ ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ఇటీవల కళాశాలలో కొత్తగా విద్యార్థులు చేరారని, ఈ రెండు, మూడు రోజులలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఇంటర్ ఎడ్యుకేషన్ అధికారి సుదర్శన్ తెలిపారు. జిల్లా వైద్యశాఖ అధికారులు సైతం ఏఎన్ఎం, ఆశా కార్యకర్తల నెలవారి సమావేశాలలో డ్రగ్స్ నిషేధం గురించి తెలిపి క్షేత్రస్థాయిలో వారి ద్వారా ప్రజలకు అవగాహన కల్పించేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. స్పందించిన డీపీఓ బిక్షపతి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. శాఖల వారీగా అధికారులు డ్రగ్స్ నిషేధం పై ఒక టార్గెట్ ను నిర్దేశించుకుని పని చేయాలని ఆయన సూచించారు. వచ్చే సమావేశానికి ఆర్టీసీ డి ఎం కూడా హాజరు అయ్యేటట్టు చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో మేఘా గాంధీ,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, ఎక్సైజ్ శాఖ అధికారులు, సి సెక్షన్ అధికారినిలు పాల్గొన్నారు. అనంతరం వీసీ హాల్ లో డీ ఎల్ ఎస్ ఏ సమావేశం నిర్వహించగా అదనపు కలెక్టర్ కుల ధృవీకరణ పత్రాల జారీ విషయంలో తహసీల్దార్లు పాటించాల్సిన నిబంధనల గురించి తెలిపారు

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఉచితంగా ఇసుక

### - అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కావలసిన ఇసుకను ప్రభుత్వమే ఉచితంగా అందిస్తుందని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పేర్కొన్నారు.శనివారం మండల పరిధిలోని దేపల్లి గ్రామంలో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఆయన పరిశీలించిన సందర్భంగా మాట్లాడుతూ, ఇందిరమ్మఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను ప్రభుత్వమే అందిస్తుందని, అందుకు అవసరమైన రవాణా ఖర్చులు లబ్ధిదారులు భరించవలసి ఉంటుందని, ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరతగతిన నిర్మాణాలు చేపట్టేలా ప్రోత్సహించాలని,ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభించిన వారు నిర్దేశిత గడువులోపు,నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో కూడిన నిర్మాణ పనులు పూర్తి చేసుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నవీన్,హౌసింగ్ పీడీ విద్యంభాస్కర్,తహసిల్దార్ శ్రీనివాస్,ఎంపీడీఓ జయరాం నాయక్, ఎంపీఓ నసీర్ అహ్మద్,వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కార్మికుల దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

### - సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య



**జడ్చర్ల అర్బన్, మేజర్‌న్యూస్:** ఈనెల 9వ తేదీన జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య పిలుపునిచ్చారు. శనివారం జడ్చర్ల పట్టణంలోనిఅంబేద్కర్ కళాభవన్‌లో ఏర్పాటు చేసిన కార్మిక సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వము, ప్రజా, కార్మిక కర్షక, వ్యతిరేక విధానాలకు నిరసనగా 9న జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరగబోయే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు ఉద్యోగులు, అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను మార్చి 4 లేబర్ కోడ్‌లుగా పార్లమెంట్లో చట్టం తీసుకువచ్చారని, పెట్టుబడిదారులకు అనుకూలంగా కార్మికచట్టాలను మారుస్తూ పనిగంటలను 8 గంటల నుండి 10 గంటలుగా చట్టంలో మార్పు చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ పేరుతో పెట్టుబడిదారులకు అనుకూలంగా మారుస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులందరికీ కనీస వేతనం 26,000గా నిర్ణయించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకుల వెంకటేష్, పట్టణ కమిటీ అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు, ఆర్గనైజేషన్ సెక్రటరీలు మహేష్, కృష్ణ, గిద్ద శంకర్,యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరు ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేరు నందు. మొదటి సంవత్సరంలో అడ్మిషన్ తీసుకున్న విద్యార్థిని, విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ భద్రాసేన్ ఉచితంగా విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ చేయడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ భద్రాసేన్ విద్యార్థులతో మాట్లాడుతూ మన కళాశాలలో చేరిన విద్యార్థులకు అడ్మిషన్ డ్రైవ్ సందర్భంగా జూన్ నెలలో కూడా అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులకు ఆయా ఊర్లలో కొంతమంది విద్యార్థిని విద్యార్థులకు మన కళాశాల అధ్యాపకులు ద్వారా పరీక్షల సమయంలో రాయడానికి ఉపయోగపడే విధంగా ఎగ్జామ్‌ప్యాడ్స్ కూడా పంపిణీ చేయడంజరిగిందని తెలియజేశారు. శనివారం రోజు కళాశాలకు వచ్చిన మొదటి సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ చేస్తూ , విద్యార్థులు మంచిగా చదువుకోవాలంటే ,మంచి ఆలోచనతో ఉండాలని, మంచి ఆరోగ్యాన్ని కలిగి ఉండాలని, ఆరోగ్యాన్ని కలిగి ఉండాలంటే, మంచి ఆహారంతో పాటు, మనము వాటర్ కూడా బాగా తాగాలని, వాటర్ కూడా మన ఆరోగ్యాన్ని కాపాడుతుందని, లంచ్ టైం లో వాటర్ బాటిల్స్ చాలా మంచిగా ప్రతి విద్యార్థికి ఉపయోగకరంగా ఉంటాయని తెలియజేశారు. ఈ సంవత్సరం గత సంవత్సరం కంటే విద్యార్థులు మన కళాశాలలో ఎక్కువ మంది చేరారని, అందుకు కృషి చేసిన కళాశాల అధ్యాపకులకు , బోజనేత్తర సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. ప్రతి ఒక్కరము బాధ్యతగా ఉండాలని, విద్యార్థులు రెగ్యులర్గా కళాశాలకు రావాలని, క్లాసులు వినాలని, బాధ్యతగా క్రమశిక్షణగా మెలగాలని, మంచి అలవాట్లు కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఖాన్ వాలా, ఫిజిక్స్ వాలా పేరుగాంచిన ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ వారితో ఎంపీసీ విద్యార్థులకు బైపిసి విద్యార్థులకు నీట్, జేఈఈ, మెయిన్స్ అడ్వాన్స్ మరియు ఆర్ట్స్ విద్యార్థులకు కూడా ఈ సంవత్సరం నుండి మీ అందరికీ పి పి టి కోచింగ్ క్లాసులు,తీసుకోవడం జరుగుతుందని తెలిపారు, అందరూ విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకుని మీ భవిష్యత్తును మంచి మార్గంలో నిర్మించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భద్రాసేన్, అధ్యాపకులు కృష్ణకుమారి, హనుమంత్ రెడ్డి, కృష్ణయ్య, రవీందర్, జ్ఞానేశ్వర్ రెడ్డి, జాకీర్ హుస్సేన్, ఈశ్వర్, వెంకటలక్ష్మి, శిల్ప, బోధనేతర సిబ్బంది విమలాదేవి , వెంకటేష్, మధు, వెంకట్ రాములు, వేణు పాల్గొన్నారు.

## బాసర ఐఐటికి కోటకొండ బాలిక ఎంపిక



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** బాసర ఐఐటికి నారాయణపేట మండలం కోటకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని సాహితీ ఎంపికయ్యారు.ఎంపికైన అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. ఎంపికైన అభ్యర్థులకు ఈ నెల 7,8,9 తేదీల్లో యూనివర్సిటీ క్యాంపస్ లో కౌన్సిలింగ్ నిర్వహించనున్నారు. సాహితీ ఎంపిక పట్ల పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు అభినందించారు.

## జూలై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని గ్రామ గ్రామాన నిర్వహించాలి



**దామరగిద్ద మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో శనివారం ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ 31 సంవత్సరాల ఎమ్మార్పీస్ ఉద్యమ చరిత్రను మరియు ఎమ్మార్పీఎస్ ఉద్యమం సాధించిన విజయాలను ప్రతి పట్టణంలో ఎల్ఈడి స్క్రీన్ ద్వారా సమాజానికి తెలియజేయాలి అని అన్నారు. ఉద్యమానికి సహకరించిన అన్ని కుల సంఘాల నాయకులను సత్కరించి కృతజ్ఞత చాటాలి అని కోరడం జరిగింది. ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నూతన తరం యువతతో మండలం లోని అన్ని గ్రామాల్లో నూతనంగా కమిటీ నిర్మాణం చేపట్టాలన్నారు.జులై 7న ఎమ్మార్పీఎస్ జెండా ఎగరవేసి ఆవిర్భావ దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరుపుకోవాలి అని కమిటీ మెంబెర్స్ నిర్ణయంచుకోవడం జరిగింది. అలాగే కమిటీ ఇన్చార్జిలను నియమించడం జరిగింది.వారిలో గజలప్ప మాదిగ .నరేందర్ మాదిగ ,ఆనంద్ మాదిగ, వెంకటప్ప మాదిగ ,గోపాల్ మాదిగ లను మండల ఇన్చార్జిలుగా ఎన్నుకొవడం జరిగింది.

## ఘనంగా ఎక్సైజ్ ఆధ్వర్యంలో వజ్రోత్సవ వనమహోత్సవం : ఎస్ఐ పురుషోత్తం రెడ్డి




**మహమ్మదాబాద్ మేజర్‌న్యూస్.** మండలపరిధిలోని వెంకటరెడ్డి పల్లి గ్రామంలో 2025 సంవత్సరం వర్షాకాలం వనమహోత్సవం కార్యక్రమం కోస్గి ఎక్సైజ్ స్టేషన్ ఆధ్వర్యంలో ఈత మొక్కలను నాటారు. ఇట్టి కార్యక్రమంలో ఎక్సైజ్ స్టేషన్ యొక్క ఎస్ఐ పురుషోత్తం రెడ్డి. మహమ్మదాబాద్ గ్రామ గౌడ కులస్తులు నగర్. వెంకటేష్ గౌడ్. గోటూర్ సత్తయ్య. వెంకటరెడ్డి పల్లి గ్రామ మాజీ వైస్ ఎంపీపీ రాధారెడ్డి. మాజీ సర్పంచులు. రాములు. బాలవర్ధన్ రెడ్డి. వెంకట్ రెడ్డి. ఎక్సైజ్ సిబ్బంది గ్రామస్తులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులు ఎదురెదురుగా వస్తూ ఢీ



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** తెలకపల్లిమండల పరిధిలోని గడ్డంపల్లి మూలమలుపు వద్ద శనివారం ఇద్దరు ద్విచక్ర వాహనదారులు ఎదురెదురుగా వస్తూ ఢీకొని తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను గడ్డం పల్లికి చెందిన సాయి, నాగర్‌కర్నూల్‌కు చెందిన కళ్యాణ్ గా గుర్తించారు. బాధితులను నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితుల పరిస్థితి విషమంగా ఉన్నట్టు గ్రామస్తులు తెలిపారు.

## నూతన వాల్మీకి దేవాలయ నిర్మాణానికి విరాళం : బాసు హనుమంతు నాయుడు



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని మల్లెందొడ్డి గ్రామంలో నూతన శ్రీశ్రీశ్రీ వాల్మీకి దేవాలయ నిర్మాణం కొరకు బిఆర్ఎస్ పార్టీ గద్వాల ఇన్చార్జి బాసు హనుమంతు నాయుడు చేతుల మీదుగా 30,000/- రూపాయలను విరాళంగా వాల్మీకి కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో డి.శేఖర్ కుమార్ నాయుడు,శివ గోపాల్, తిమ్మప్ప, కర్ణ, కె.నరసింహులు, హుస్సేన్, జగన్, మద్దిలేటి, వీరేష్, ఎల్లప్ప, పాపన్న, లక్ష్మన్న, బడేసాబ్, మౌలాలి, విష్ణు, రవి, ఆంజనేయులు, కామేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమ సమాజ నిర్మాణమే ఎర్రజెండా లక్ష్యం




**మరికల్ మేజర్ న్యూస్:** సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ బాల నరసింహా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)నమరికల్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ బాల నరసింహా మహాసభ ప్రారంభంలో ఎర్రజెండా అరుణ పతాకాన్నిఎగురవేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ మనదేశంలో ఏర్పడి నేటికీ 100 సంవత్సరాలు అయ్యిందని అప్పటినుండి ఇప్పటివరకు ఎప్పుడు అధికారంలో లేకున్నా నిరంతరం పేద ప్రజల పక్షాన ప్రజలకు అండగా నిలబడి వారికి జరిగే అన్యాయాల పైన దోపిడీల పైన వెట్టి చాకిరి విముక్తి పైన అనేక పోరాటాలు చేసిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ. మనదేశంలో చాలా పార్టీలు ఉన్నాయి కానీ పేద ప్రజల పక్షాన నిలబడే పార్టీ ఏదైనా ఉంది అంటే అది భారత కమ్యూనిస్టు పార్టీ అని ఆయన అన్నారు. అదేవిధంగా మనదేశంలో బిజెపి ప్రభుత్వంలో ప్రజాస్వామ్యానికి స్వేచ్ఛ లేకుండ పోయింది ఈ దేశంలో ఉన్న మేధావులకు గాయకులకు కవులకు ప్రశ్నించే హక్కు లేకుండా మరి గొంతు నొక్కడమే ప్రధానపనిగా ఈ బీజేపీ ప్రభుత్వం చేస్తుంది ఈ దేశంలో మూడుసార్లు అధికారం లోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఒక కొత్త పరిశ్రమను కూడా తీసుకురాలేదు విద్యార్థుల గురించి మనదేశంలో ఒక యూనివర్సిటీ కూడా తీసుకురాలేదు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తాను ఈ ప్రభుత్వం సంవత్సరానికి 20వేల ఉద్యోగాలను కూడా భర్తీ చేయలేకపోయింది అధికారం వచ్చిన మొదట్లో ప్రపంచంలో ఉన్న నల్ల ధనం తీసుకొచ్చి పేదలకు పంచుతానని చెప్పిన నరేంద్ర మోడీ పేద ప్రజలకు జన్ధన్ ఖాతా ఓపెన్ చేయించి ఒక్క రూపాయి కూడా పేద ప్రజల ఖాతాలో వేయకుండా తిరిగి వారి నుండే సంవత్సరానికి బ్యాంకు చార్జెస్ పేరుపైన 300 నుంచి 500 వరకు కోతలు విధిస్తున్నదని ఆయన అన్నారు. భారతదేశంలో అనేక మతాలకు చెందిన వారు జీవిస్తున్నారు వాళ్ల మధ్యన ఏనాడు మత ఘర్షణలు లేవు కానీ ఈ బీజేపీ ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుంచి హిందూ మతం పేరు పైన మత రాజకీ యాలు చేస్తూ ఎన్నికలలో నెగ్గుతూ వస్తుంది ఇది ప్రధానంగా బిజెపి ప్రధాన ఎన్నికల స్టంట్. మన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్న మాటను ఇప్పటిదాకా నెరవేర్చుకోలేదు అదేవిధంగా రైతు భరోసా ఎకరాకు ఒక సంవత్సరానికి పదివేల నుంచి 15 వేల రూపాయలు ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు పూర్తిస్థాయిలో చెల్లించలేదు తక్షణమే ఈ రెండిటిని పూర్తిస్థాయిలో అమలు చేయాలని అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ళ విషయంలో ఎటువంటి రాజకీయ ప్రమేయం లేకుండా మొదటి విడతలో ఇస్తున్న ఇండ్లను ఇల్లులేని పేద ప్రజలకు ఇల్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ విజయ రాములు నారాయణపేట జిల్లా కౌన్సిల్ సభ్యులు నరసింహ వెంకటేష్ సంతోష్ రాము కోస్గి శ్రీను నాగరాజు వివిధ మండలాల గ్రామాల ప్రజలు ప్రతినిధులు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆటో డ్రైవర్స్ ర్యాలీ

### - మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా




**మాగనూరు మేజర్‌న్యూస్ :** ఆటో డ్రైవర్ సంక్షేమాన్ని కాపాడేందుకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ హామీ మేరకు 12వేలు అర్థిక భృతి ఇవ్వాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించి మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ధర్నా కార్యక్రమానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాం ,%జ×ఖ% జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్రాజ్ హాజరై ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు పథకం వలన ఆటో డ్రైవర్స్ తీవ్ర నష్టపోతున్నారని ఆటో డ్రైవర్స్ కు ప్రభుత్వ హామీ మేరకు సంవత్సరానికి 12 వేల రూపాయల ఆర్థిక భృతి అందివ్వాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరల వల్ల ఆటోల ద్వారా వచ్చే సంపాదన కుటుంబ పోషణకు సరిపోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పెరుగుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస అవసరాలు తీర్చుకోలేని దుస్థితిలో ఆటో డ్రైవర్స్ ఉన్నారని అన్నారు. ఆర్టిఓ అధికారుల ,పోలీసు అధికారుల వేధింపులు, ప్రైవేటు ఫైనాన్స్ సంస్థల వేధింపులను ఆపాలని ఉన్నారు ఆటో డ్రైవర్స్ కు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్ల ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు .థర్డ్ పార్టీ ఫైనాన్సు ప్రభుత్వమే చెల్లించాలన్నారు. రోజు మొత్తంగా కష్టపడ్డ 500 నుండి 600 వరకు కూడా రావని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసుల కంట్లో పడి చలాన్ వేస్తే తీరని నష్టం ఏర్పడుతుందన్నారు. ఆర్టిఓ,పోలిస్ వేధింపులు ఆపాలని కోరారు. అంతకుముందు బస్టాండ్ నుంచి తాహాసిల్దార్ కార్యాలయం కు చేరుకున్నారు. ధర్నా చేసారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడుకున్న వినతిపత్రాన్ని మాగనూర్ మండలం తహసిల్దార్ నాగలక్ష్మి అందజేశారు. ఈ ధర్నాలో ఆటో యూనియన్ నాయకులు దండుబస్వరాజ్, నామలి తిమ్మప్ప, దబ్బుడు వాబయ్య, దబ్బుడు శ్రీకాంత్, రాజేందర్ గౌడ్ మేకలివెంకటేష్, జంగిటి శ్రీకాంత్, దబ్బుడు శ్రీకాంత్ కెరవి భీమరాజ్ కుమ్మరి నర్సింలు పాల్దాస్ నరేష్ సగరం మారెప్ప తదితరులు పాల్గొన్నారు.

# బాల్య మిత్రునికి కన్నీటి వీడ్కోలు : అంతిమయాత్రలో పాల్గొన్న మిత్ర బృందం



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** బాల్య మిత్రుని కి తోటి స్నేహితులు చివరిసారిగా కన్నీటి వీడ్కోలు పలికారు గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న స్నేహితుడు గురువారం మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న 2005 .06 విద్యా సంవత్సరంలో పదవ తరగతి వరకు కలిసి చదువుకున్న స్నేహితులు స్నేహితుని అంతిమయాత్రలో పాల్గొన్నారు వివరాల లోకి వెళ్తే పెద్దమందడి మండల కేంద్రంలోని చిన్నమందడి గ్రామానికి చెందిన గుండెమోని నాగరాజు 2005-06 పదవ తరగతి చదువుకున్నారు నాగరాజు గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ శుక్రవారం 04-07-2025 రోజున చనిపోవడం జరిగింది. తోటి స్నేహితులు నాగరాజు అంత్యక్రియలకు హాజరు కావడం జరిగింది. అలాగే స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవాలని భావించి కొన్ని రోజులుగా మన గ్రూపులో ఆర్థిక సహాయం అందిస్తున్నారు... స్నేహితులు ఎప్పటి నుంచో గేట్ టూ గేదర్ ప్రోగ్రాం చేసుకోవాలని అనుకుంటున్నాము కదా.! మన స్నేహితులు కూడా కలుద్దామా వద్దా చెప్పడి, రెస్పాన్స్ అవ్వడి అని అడగగా కొంతమంది కలుద్దాం అని చెప్పారు ఇంకొంత మంది వారి యొక్క సమయం అడ్జస్ట్ కాలేక రెస్పాన్స్ కాలేదు. కానీ మన గుండెమోని నాగరాజు స్నేహితుని విషయంలో మన అందరిలో మానవత్వం ఉంది అని నిరూపించారు... ఎంతపనిలో ఉన్న, ఎన్ని సమస్యలు ఉన్న స్నేహితుని ఆరోగ్యం కోసం ఆర్థిక సహాయం చేశారు, అతన్ని యొక్క ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు.! వారి అందరికీ కూడా ప్రతి ఒక్కరికీ అభినందలు... ఇంకా కొంతమంది వారియొక్క సహకారాన్ని అందించలేదు, వారు కూడా మీ సహకారాన్ని అందిస్తే మన స్నేహితుని కుటుంబానికి కొంతైనా సహాయం అందించిన వాళ్ళం అవుతాము... ఈరోజు నాగరాజు అంత్యక్రియలకు హాజరైన స్నేహితులు.గోపాల్ కృష్ణ యాదవ్,మధు సుధన్ రెడ్డి,సుక్క మధు,సత్య నారాయణ,వెంకటస్వామి,మధు మనిగిల్ల,రవిచంద్ర,ఓ.రామకృష్ణ, కొమ్ము చెన్న కేశవులు,జీ శ్రీనివాసులు, యం రాజు,వెంకటేష్,కొమ్ము విష్ణుపాల్గొన్నారు

## ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ప్రకారం , తక్షణమే ఎస్సీలకు క్రొత్త కుల ధృవీకరణ పత్రాలు జారీ చేయాలి: గద్వాల కృష్ణ మాదిగ ఉద్యోగుల సమైక్య జాతీయ ఉపాధ్యక్షులు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ఎస్సీల్లోని 59 ఉపకులాలను మూడు గ్రూపులుగా విభజించి ఏప్రిల్ మాసంలో జీవో 33 ను జారి చేసినప్పటికీ, నేటి వరకు కూడా ఎస్సీ వర్గీకరణ ప్రకారము, ఎస్సీ లోని 59 ఉప కులాలకు మూడు గ్రూపులుగా, క్రొత్త కుల ధృవీకరణ పత్రాలను జారీ చేయడంలో అలసత్వం ప్రదర్శించడాన్ని నిరసిస్తూ, తక్షణమే ఎస్సీల్లోని మూడు గ్రూపుల ప్రకారం ఆయా కులాలకు క్రొత్త కుల ధృవీకరణ పత్రాలు జారీ చేయాలని కోరారు. ఎస్సీ అభ్యర్థులకు నూతన కుల ధృవీకరణ పత్రాలను జారీ చేయుటకు, వనపర్తి జిల్లాలోని 15 మండలాలకు సంబంధించిన ఎమ్మార్వోలకు ఆదేశాలు జారీ చేయవలసిందిగా కోరుతూ గద్వాల కృష్ణ, మాదిగ ఉద్యోగుల సమైక్య జాతీయ ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) బి. వెంకటేశ్వర్లు తోచర్చించి, వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో బొరెల్లి వెంకటయ్య ఎం. ఈ.ఎఫ్ జిల్లా అధ్యక్షులు తగుల సివిల్ కుమార్ ఎం.ఈ.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, గంధం దాసు ఎం. ఈ. ఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ పాల్గొన్నారు.

# విరిగిన హైమాస్ట్ లైట్ స్థాంభలకు మోక్షం లభించాదా ? అధికారులకు కనబడవా?

## - ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పట్టణ వాసులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట్ జిల్లా కేంద్రం లో గత రెండు నెలల క్రితం చిన్న పాటి వర్షానికి నడి రోడ్డు మీద వీధి లైట్లు స్థం భాలు పడి పోతే కనీసం పట్టించుకునే వారు లేరా? అంటూ పట్టణ వాసులుఅడుగుతున్నారు ? ఇప్పటికే నెలలు గడుస్తున్న ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న విధంగా ఉంది అంటు స్థానికులు చర్చించు కుంటున్నరు ప్రదానంగా మెయిన్ రోడ్డు పక్కనే వ్యవసాయ మార్కెట్ ఉంది నిత్యం ప్రజలు రద్దీగా ఉన్నటువంటి ప్రాంతంలో నిత్యంఅధికారులుపాలకులు అదే మార్గంలో వెళ్తున్న కూడా వాళ్లకు కనబడావ అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా రు అదేవిధంగా మిషన్ భగీరథ నీళ్ళు విషయానికి వస్తె ఆ నీళ్ళు కూడా సక్రమంగా గ్రామల్లో సరఫరా కావడం లేదు మిషన్ భగీరథ నీటి ట్యాంకులు కూడా గ్రామాలలో కడిగే నాథుడే లేడనీ ప్రజలు వాపోతున్నారు 18 నెలలుగా సర్పంచ్‌లు లేకపోవడముతో గ్రామాల్లో మురుగుడ్రెయినేజీతొ కంపుకొడు తున్న, అధికారులు పట్టించుకోవడం లేదనీ అంతేకాకుండా గ్రామాలలో వీధి దీపాలు కూడా సక్రమంగా లేవు, హరిత హారం చెట్లు కూడా పెట్టడం లేదు, ఉన్న చెట్లు కు నీళ్ల పోసే దికులేదనీ దానికితోడు కొన్ని గ్రామాలలో ట్రాక్టర్ లు సర్వీసింగ్ చేయక మూలకీ పడ్డా యంటు ప్రజలు వాపోతున్నారు ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు చొరవ తీసుకొని సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు

# ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్) గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ప్రతి నెలా ఈవీఎం గోడౌన్ తనిఖీ చేయాల్సిన నిబంధన ఉందని తెలిపారు. ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల ప్రకారం తనిఖీలను కచ్చితంగా అమలు చేస్తున్నారని చెప్పారు. ఈవీఎంల భద్రతకు ఎన్నికల ప్రక్రియలో అత్యంత ప్రాధాన్యత ఉన్నదని కలెక్టర్ పేర్కొన్నారు. అందువల్ల ప్రతి నెలా నిర్దేశిత తేదీకి ఈవీఎం గోడౌన్‌ను పరిశీలిస్తూ భద్రతా ఏర్పాట్లను సమీక్షిస్తున్నామని తెలిపారు. ఈ తనిఖీలో కలెక్టర్ ఈవీఎంల నిల్వ పరిస్థితులు, గోడౌన్‌లో ఏర్పాటు చేసిన భద్రతా వ్యవస్థలను స్వయంగా పరిశీలించారు. గోడౌన్‌లో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాల పనితీరు, గోడౌన్‌లో ఉన్న సీల్స్ (ముద్రలు) వివరాలు, అనధికార వ్యక్తుల ప్రవేశాన్ని నిరోధించేందుకు తీసుకున్న చర్యలు తదితర అంశాలను తెలుసుకొన్నారు. భవిష్యత్‌లో కూడా భద్రతకు ఏ మాత్రం లోటు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరిండెంట్ రవికుమార్, బాలకృష్ణ, ఎండి హుస్సేన్, రామకృష్ణ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.

# పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్. అమరేందర్



**వెల్దండ. మేజర్‌న్యూస్.** మండల పరిధిలోని గుండాల గ్రామ సమీపంలోని ఏకలవ్య .మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల. మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలను నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్. శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులు, ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు పట్టిక, బాలికల, బాలుర వసతి గృహ భవనాలను సందర్శించి పరిశీలించారు. అలాగే మరుగుదొడ్ల నిర్వాణ, పారిశుద్ధ్య నిర్వహణ. విద్యా బోధన పలు అంశాలు అడిగి తెలుసుకున్నారు . ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ కోడం భాస్కర్, ఉపాధ్యాయులు రీనా,అనీషా, కీర్తి, రాహుల్, పర్వీన్, ఇమాదుద్దీన్, మల్లిక పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలు అభినందనీయం

## - కల్వకుర్తి సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** ఖర్చుతో కూడుకున్న వైద్యం ఉచితంగా అందించడం అభినందనీయమని కల్వకుర్తి సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి తెలిపారు. కల్వకుర్తి పట్టణంలోని సికేఆర్ ఫంక్షన్ హాల్ లో శనివారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ఐక్యత ఫౌండేషన్, శంకర నేత్రాలయ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రముఖ సీనియర్ డాక్టర్ దామోదర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కల్వకుర్తి సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి హాజరై ఉచిత కంటి వైద్య శిభిరంలోని సేవలను పరిశీలించారు, అద్దాల పంపిణి, కంటి సర్జరీలకు సంబంధించిన పలు విషయాలు వైద్య బృందంతో చర్చించారు, నియోజకవర్గంలో కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతి పేదవాడికి అండగా ఉండి వారికి చూపును అందించేందుకు కృషిచేస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సేవలను న్యాయమూర్తి అభినందించారు, గత కొన్ని నెలలుగా నేను ఎక్కడ చూసిన నా సుంకిరెడ్డి సామాజిక సేవలు గమనిస్తున్నానని, వాటికి సంబంధించిన పలు విషయాల గురించి తెలుసుకున్నానన్నారు, సమాజం పట్ల ప్రజలకు ఏదో చెయ్యాలనే సేవా దృక్పథానికి అభినందిస్తున్నానని న్యాయమూర్తి పేర్కొన్నారు, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి లాగే ప్రతి ఒక్కరు సమాజం పట్ల ఎంతో కొంత సేవ దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు, పేదలకు ఉచిత కంటి సర్జరీలు,అద్దాల పంపిణి వంటి వ్యయంతో కూడుకున్న సేవలందిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిని ప్రసశించారు, ఇలాంటి గొప్ప కార్యానికి ఆహ్వానించడం పట్ల న్యాయమూర్తి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, అనంతరం డా.దామోదర్ రెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి ప్రాంతంలో ఇంత గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టి, పేదలకు ఉచితంగా కంటి పరీక్షలతో పాటు సర్జరీలు ఉచితంగా అందించడంపై సుంకిరెడ్డిని అభినందించారు, సమాజంలోని ప్రతి ఒక్కరు సామాజిక సేవ దృక్పథం కలిగి ఉండాలని సూచించారు. అనంతరం సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలు తమ ఆర్థిక ఇబ్బందులు, పలు కారణాల వలన కంటి సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్నారని, నియోజకవర్గంలో కంటి సమస్యతో ఇబ్బంది పడుతున్న ప్రతి పేదవాడికి తన వంతు ప్రయత్నంగా అండగా ఉండటానికి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు సుంకిరెడ్డి తెలిపారు, ఉచిత కంటి వైద్య





శిబిరం వారం రోజులపాటు నిర్వహిస్తున్నామని నియోజవర్గంలోని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సుంకిరెడ్డి కోరారు, ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై పలు సూచనలు చేసిన న్యాయమూర్తి శ్రీదేవి, డాక్టర్ దామోదర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, మొదటిరోజు ఉచిత కంటి వైద్య శిబిరంలో దాదాపు 800 మంది హాజరయ్యారు, 600 మందికిపైగా కంటి పరీక్షలు నిర్వహించారు, అందులో 35 మందికి కంటి శుక్లాల సర్జరీకి ఎంపికయ్యారు, 300 మందికి పైగా ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పవన్ కుమార్, రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బీస బాలరాజు, యువజన నాయకులు పర్శపాకుల రమేష్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

# గురుకులాల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలి : కలెక్టర్ పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** గురుకుల పాఠ శాలలు, కళాశాలలో విద్యార్థు లకు సరైన వసతి సౌకర్యా లను కల్పించాలని జిల్లా కలె క్టర్ సిక్తా పట్నాయక్ సూచిం చారు. శనివారం జిల్లా కేంద్రా నికి సమీపంలోని సింగారం చౌరస్తాలో గల గురుకుల బాలురపాఠశాల,కళాశాల( దామరగిద్ద) ను ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయుల సంఖ్యా వివరాలను అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లను పరిశీలించారు. పాఠశాలలో ప్రస్తుతం ఉన్న వసతులు, అవసరమైన సౌకర్యాల గురించి ఉపాధ్యాయులతో చర్చించారు. అవసరమైన వసతి, సౌకర్యాల గురించి నివేదిక ఇవ్వాలని ఆదేశిం చారు. పాఠశాల పరిసరాల ను పరిశుభ్రంగా ఉంచుకో వాలని సూచించారు. కార్య క్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కెసిఆర్ పాలనే తెలంగాణకు శ్రీరామరక్ష

## - మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి కె.సి.ఆర్ ఇటీవల స్వల్ప అనారోగ్యానికి గురి కావడంతో శనివారం మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బృందం కెసిఆర్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ,జిల్లా నేతలు.మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మరియు ఏం.ఎల్.సి నవీన్ రెడ్డి,మాజీ ఎం.ఎల్.ఏలు రావుల.చంద్రశేఖర్ రెడ్డి,జైపాల్ యాదవ్,గువ్వల.బాలరాజు ఈరోజు నందినగర్ నివాసంలో కలిసి. వారు కె.సి.ఆర్ ఆరోగ్య ,యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కొద్దిసేపు భేటీ అయిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బృందంతో కె.సి.ఆర్ పార్టీనిర్మాణం,రాష్ట వ్యాప్తంగా ప్రజల సమస్యలు,జిల్లాలో పార్టీ బలోపేతం గురించి చర్చించి పలుసూచనలు చేశారు. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర సాధకులు తెలంగాణ అభివృద్ధి ప్రదాతమాకు మార్గదర్శకులు కె.సి.ఆర్ అని వారి నాయకత్వం మాకు ప్రజలకు శ్రీరామరక్ష అని కొనియాడారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, భూత్పూర్, మూసాపేట,
కౌకుంట్ల, రాజాపూర్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757